# మనం

జనం కోసం అక్షర యజ్ఞం.

గుంటూరు - శుక్రవారం 10 ఏప్రిల్ 2026 | సంపుటి: 10 | సంచిక: 95 | పేజీలు: 8+4 | వెల: రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


తిరుమలలో సినీ తారలు, ప్రముఖుల సందడి



3

'ఆమె'ను కిచెన్‌లోకి రానివ్వకపోవడం కిరాతకమే



2



# మీ భూమి- మీహక్కు.. మార్చేది ఎవడురా?

## మారీచుడి కన్నా ఎక్కువ వేషాలేస్తున్నాడు..

## సూరేపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

■ పి.మీరాహుస్సే ఖాన్

**అమరావతి, (మనం ప్రత్యేక ప్రతినిధి):** 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 ప్రక్రియ పూర్తి చేసి 1.12 కోట్ల పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. సూరేపల్లిలో గురువారం ప్రజా వేదిక ఏర్పాటు చేసి, పట్టాదారు పాస్ పుస్తకాల్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, 16,816 గ్రామాల్లో రీసర్వే చేయాల్సి ఉంది, ఇప్పటికి 6,976 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి అయ్యింది, 21.23 లక్షల పాస్ పుస్తకాలను పంపిణీ చేశాం. జూలై నాటికి మరో 9 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ నెలలోనే 1,56,433 పాస్ పుస్తకాలు ఇచ్చాం. మరో 80 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాల్సి ఉంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లతో ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. ఎవరూ తారుమారు

...మిగతా 2లో

> సాక్షాత్తు సీఎం చంద్రబాబు ఫీల్ లో తిరిగి, భూమి వివరాల తనిఖీ అనంతరం రైతు నాంచారయ్యకు మీ భూమి-మీ హక్కు కింద పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందించారు. మీ హక్కుని మార్చేది ఎవడురా అని భరోసా ఇచ్చారు. దీనితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతన్నలు జేజేలు పలికారు. వేమూరు మండలం సూరేపల్లి ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రైతులకు పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణి చేశారు.



## హజ్ యాత్రకు పూర్తి ఏర్పాట్లు చేయండి

### మైనారిటీ సంక్షేమం, న్యాయ శాఖ మంత్రి ఫరూక్

మచిలీపట్నం ఏప్రిల్ 9,(మనం న్యూస్): దేశంలో ఈ సంవత్సరం మొట్టమొదటిసారిగా రాష్ట్రం నుండి వెళ్తున్న హజ్ యాత్రికులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా సజావుగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర మైనారిటీ సంక్షేమం, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మంత్రివర్యులు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, రాష్ట్ర హజి కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ భాష ,

...మిగతా 2లో

## పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం అనివార్యం!

### పిల్లల్లో సృజనాత్మకత దెబ్బతినకుండా చట్టం రూపొందించండి

- దీనిపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు
- మంత్రుల బృందం సమావేశంలో నారా లోకేష్ స్పష్టీకరణ



తాడేపల్లి, ఏప్రిల్ 9, మనం న్యూస్: సోషల్ మీడియాకు 13 సంవత్సరాల లోపు బాలలను దూరంగా ఉంచడంపై విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను

...మిగతా 2లో



ఇంధన కొరతపై ఆందోళనలు

## గల్ఫ్ దేశాలకు పయనమైన కేంద్ర మంత్రులు

### సమస్య పరిష్కారమయ్యేనా?

ఢిల్లీ, ఏప్రిల్ 9: అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ.. దేశీయంగా ఇంధన కొరతపై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురీ ఖతార్ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. హర్‌దీప్‌సింగ్ పురీ ఈరోజు, రేపు ఖతార్‌లో పర్యటించనున్నట్లు

...మిగతా 2లో

## పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్

### దిగ్విజయంగా ముగిసిన మంత్రి దుర్గేష్ రెండు రోజుల ముంబయి పర్యటన



2

## 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి గ్లోబల్ ఎఐ సిటీగా విశాఖ

### గూగుల్ మెగా ప్రాజెక్టుతో చారిత్రాత్మక మైలురాయి

### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఏప్రిల్ 09 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటీ రంగంలో చారిత్రాత్మక ముందడుగు వేయబోతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 28న విశాఖపట్నంలో ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ డేటా సెంటర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. సుమారు 15 బిలియన్ డాలర్లు (రూ.1.35 లక్షల కోట్లు) భారీ పెట్టుబడితో 601 ఎకరాల విస్తీర్ణంలో ఈ మెగా ప్రాజెక్టు రూపుదిద్దుకోనుందని, 2028 జూలై నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి అపూర్వమైన పెట్టుబడులు రావడంతో పాటు లక్షల

...మిగతా 2లో

## నాడు వైసీపీలో విధ్వంసం నేడు సంక్షేమం, అభివృద్ధి

### మంత్రి రామానాయుడు



**పోడూరు ఏప్రిల్ 9 మనం న్యూస్:** గత వైసిపి పాలన ధ్వంసం, విధ్వంసంతో మొదలైతే నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన నడుస్తుందని రాష్ట్ర జలవనూర్ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఇరిగేషన్ నిధులు 4.49 కోట్లతో 17 పనులకు ఆయన కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాల్లో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలన నిరంకుశత్వం, రాక్షస, అరాచక, వేధింపులు కక్షలు, కేసులతో సాగిందన్నారు. ప్రజల స్వేచ్ఛగా నవ్వుకునేందుకు, మాట్లాడుకునే పరిస్థితి లేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లో కలయికతో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. 2029 ఎన్నికల్లో అధికారంలోకి రావాలని చూస్తున్న వైసిపి అభివృద్ధి సంక్షేమాన్ని మరింత ఎక్కువ చేస్తామని చెప్పడం లేదని, గొడ్డలి పట్టుకొని రఫా రఫా అంటూ పొట్టేలు తలలు నరికినట్టు అందరి తలలు నరుకుతామని బహిరంగంగా చెబుతున్నారని, అటువంటి రాక్షసత్వ

...మిగతా 2లో



## భాష ప్రవహించే నది లాంటిది! ఆ ప్రవాహం ఆగి పోతే భాష మృత ప్రాయమౌతుంది

### సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

విజయవాడ, ఏప్రిల్.9,(మనం న్యూస్): తెలుగు భాష పరిరక్షణ పై జరగాల్సిన వేగంతో, నిర్దుష్టత తో కార్యక్రమాలు జరగకపోవడం విచారకరమని సి. ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ పేర్కొన్నారు. 'పరవస్తు చిన్నయ సూరి వైదుష్యం' పై స్థానిక కె.బి.ఎన్ కళాశాలలో గురువారంనిర్వహించిన జాతీయ సదస్సు ముగింపు సభలో ఆయన విశిష్ట అతిథి గా పాల్గొనారు. కృష్ణా విశ్వవిద్యాలయం,కె.బి.ఎన్ కళాశాల, చెన్నపురి తెలుగు అకాడమీ లు సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక విద్య వరకు మాతృ భాషలో విద్యా బోధన జరగాలని అధ్యయనాలు

...మిగతా 2లో

## మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- పోషకాహారంతోనే చిన్నారుల ఉజ్వల భవిష్యత్
- అంగన్వాడీల రూపురేఖలు సమూల మార్పు
- 55,766 కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- 185 కోట్లతో 130 కొత్త అంగన్వాడీ కేంద్రాలు
- గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



2

ఆగని దాడులు

## కాల్పుల విమరణ ఒప్పందం అమలయ్యేనా?

వాషింగ్టన్, ఏప్రిల్ 9: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించడం కోసం కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా.. పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామాలపై తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక పోస్ట్ చేశారు. యుద్ధం ముగింపునకు సంబంధించి పూర్తిస్థాయి ఒప్పందం

...మిగతా 2లో



## మంత్రి టీజీ భరత్ గుప్తాను కలిసిన సీఐఐ చైర్మన్

కర్నూలు, ఏప్రిల్ 09మనం న్యూస్: రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తాను సీఐఐ ప్రతినిధులు కలిశాను. ఏపీ సీఐఐ ఛైర్మన్ ఎస్. నరేంద్ర కుమార్, వైస్ ఛైర్మన్ డాక్టర్ జి.సాంబశివరావు, సీనియర్ డైరెక్టర్ రాజేష్, విజయవాడ హెడ్ చందన్ మర్యాద పూర్వకంగా మంత్రిని కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి చర్చించారు.

## ప్రతి నేతన్నకూ 'ఉచిత విద్యుత్' అందాల్సిందే

### మగ్గం నేతన్నలకు రూ.720 లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా

- ఈ నెల 15వ వరకు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు గడువు
- చేనేత, జౌళి శాఖ, విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశంలో మంత్రి సవిత
- చంద్రబాబుకు సినిమా చూపేంత సీన్ జగన్‌కు లేదు
- పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా ప్రజలు పట్టించుకోరు
- జగన్ పై మంత్రి సవిత విసుర్లు




విజయవాడ, ఏప్రిల్ 9,(మనం బ్యూరో): అర్హులైన ప్రతి నేతన్నకూ ఉచిత విద్యుత్ ఫలాలు అందించాల్సిందేనని, ఇందుకు విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ .సవిత స్పష్టం చేశారు. చేనేతల్లో ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామ స్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు గడువుగా పేర్కొన్నారు. విజయవాడలోని ఓ హోటల్ లో విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారుల సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు

...మిగతా 2లో

## ఇంటి పని, వంట పని చేసి పెట్టే 'పాంథర్'

### 'పని మనిషి' రోబో వచ్చేసిందోచ్..!!



2



# మీ భూమి-మీహక్కు.. మార్చేది ఎవడురా?

(మొదటి పేజీ తరువాయి)

చేసే అవకాశం లేకుండా మీకు భూ యాజమాన్య హక్కు పత్రాలను ఇస్తున్నాం. ఇ-కేవైసీ, ఆధార్ అనుసంధానంతో ఈ రికార్డును పటిష్టంగా తయారు చేసి పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం. మీ రికార్డులు ఎవరూ ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ తో మీ భూమి వివరాలు తెలుసుకునేలా ప్రత్యేకంగా ముద్రించాం. అలాగే ఈ పట్టాదారు పాస్ పుస్తకాన్ని డిజిటల్ గా లాకింగ్ చేసుకునే సౌలభ్యాన్ని కూడా కల్పించాం. యజమానులు వచ్చి ఈ-కేవైసీ, ఆధార్ తో అన్ లాక్ చేస్తే తప్ప మీ ఆస్తిని ఎవరూ తీసుకోలేరు. గత పాలకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ద్వారా బెదిరించి మీ ఆస్తుల్ని కాజేయాలని చూశారు. మేం అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దు చేసి మీకు న్యాయం చేశాం. అని సీఎం భరోసా ఇచ్చారు.

2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతీ ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌలభ్యం కల్పిస్తున్నాం. లబ్దిదారులు క్రయవిక్రయాలకు, గిఫ్ట్ డీడ్లకు అవకాశం కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాం.

రాష్ట్ర వ్యాప్తంగా 75 లక్షల మంది పేద కుటుంబాలకు ఈ నిర్ణయం ద్వారా లబ్ది కలుగుతుందని చంద్రబాబు వివరించారు. గత పాలకులు మీ భూమిపైనే కన్ను వేసి కట్టడి చేయాలని, బ్లాక్ మెయిల్ చేయాలని ఆలోచన చేశారు.

రికార్డులు తారుమారు చేసి, కబ్జాలకు, భూ వివాదాలకు తెరలేపారు. మీ ఆస్తిపై వారు బొమ్మలు వేసుకున్నారు. ఆస్తి మీది ఫోటో ఆయనది. ఇదెక్కడి చోద్యం? సరిహద్దు రాళ్లపై కూడా ఆయన బొమ్మ చెక్కించుకున్నాడు. ఇలాంటివి ఎప్పుడూ చూడలేదు. పాలకులు మంచిపని చేయాలి తప్ప ఇలాంటి పనికిమాలిన పనులు కాదు. వాళ్లు చేసిన పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి అని సీఎం చెప్పారు. అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో 49 పార్టీలు మద్దతు ఇస్తే ఒక్క సైకో పార్టీనే వ్యతిరేకించింది. అప్పుడు మూడు ముక్కలాట ఆడి ఇప్పుడు మావిగన్ అంటున్నారు. ఆయన నోటి నుంచి వేట గన్ అనే మాట కూడా వస్తుంది. వెయ్యి మంది సైకోలు వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదు. రాజధాని జోలికి వస్తే తాట తీస్తాం. అధికారంలో ఉండి రాష్ట్రాన్ని ధ్వంసం చేశాడు... ప్రతిపక్షంలో ఉండి బెదిరిస్తున్నాడు. ప్రజల ఆస్తులకు, భవిష్యత్తుకు ఇబ్బంది వస్తే ప్రాణాల్ని లెక్క చేయకుండా పోరాడాను. రౌడీయిజం బ్యాచ్ , సైకో ప్రవర్తనలతో, వితండవాదాలు చేస్తున్నారు. మారీచుడి కన్నా ఎక్కువ వేషాలేస్తున్నాడు.... ఏమీ అనకుండానే ఓ పత్రికపై దాడి చేస్తున్నారు. ఆడబిడ్డల్ని వేధించారు. ఇలాంటి ప్రవర్తనపై సమాధానం చెప్పే పరిస్థితి సైకో పార్టీకి లేదు. ఇలాంటి తరహా వ్యక్తి రాజకీయ పార్టీ వెనుక లేకపోతే ఇంటి నుంచి బయటకు రాగలడా? రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలని ప్రయత్నిస్తుంటే మనం అంతా కలిసి కాపాడుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సద్విమర్శలు చేస్తే సమాధానం ఇస్తాం. అమరావతికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు అని అబద్ధాలు చెప్తున్నారు...అమరావతి సెల్ఫ్ మోనిటైజేషన్ ప్రాజెక్టు. విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం అంటున్నారు. సీఆర్డీఏ రీజియన్ అదే అని తెలియకుండా పోయింది అతనికి. అమరావతి పేరు కూడా పలకడానికి ఇష్టం లేక విధ్వంసం సృష్టించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి తరహా వ్యక్తులను అరెస్టు చేయడానికి నాకు నిముషం పట్టదు. కానీ చట్టం తన పనితాను చేసుకుంటుందని సీఎం చెప్పారు.




## ఇంధన కొరతపై ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇరాన్ ప్రతీకార దాడులకు గురైన గల్ఫ్ దేశాల్లో ఖతార్ కూడా ఒకటి. ఈ దాడుల నేపథ్యంలో ఎల్ఎన్జీ ఉత్పత్తి, ఎగుమతులను ఖతార్ అధికారులు నిలిపివేశారు. ఇప్పుడు కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి రావడంతో ఉత్పత్తులను పునఃప్రారంచే ప్రయత్నాలు అక్కడి ప్రభుత్వం చేస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా పరిమిత కార్యకలాపాలే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హర్దీప్‌సింగ్ పురీ ఖతార్ నుంచి ఏ మేరకు చమురును సంపాదిస్తారన్నది వేచి చూడాల్సిన అంశం.

### యూఏఈకి జైశంకర్..

భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటించేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 11-12 తేదీల్లో జై శంకర్ పర్యటన ఉండనున్నట్లు సంబంధిత శాఖ పేర్కొంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేయడంతో భారత్‌లో ఇటీవల ఎల్ఎన్జీ కొరతపై ఆందోళనలు వెల్లువెత్తాయి. అయితే, కేంద్రం ఈ ఆందోళనలను కొట్టిపారేసింది.

దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని, కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారాలు నిరాధారమైనవని స్పష్టం చేసింది.

## 'ఆమె'ను కిచెన్ లోకి రానివ్వకపోవడం కిరాతకమే

**ముంబై, ఏప్రిల్ 9:** అత్త గారింట్లో కోడలిని వంట గదిలోకి అనుమతించకపోవడమూ మానసిక క్షోభకు గురిచేయడం కిందకే వస్తుందని బాంబే హైకోర్టు స్పష్టం చేసింది. భర్త తనను వంటగదిలోకి రానివ్వడం లేదంటూ ఇటీవల ఓ మహిళ కేసు పెట్టింది. దీంతో భర్త బాంబే హైకోర్టులో కేసు వేశాడు. ఈ కోర్టు ధర్మాసనం దీనిపై తీర్పునిచ్చింది. వారిద్దరూ 2022లో వివాహం చేసుకున్నారు. కొద్దికాలానికే వారి మధ్య వివాదాలు మొదలయ్యాయి. దీంతో అత్తింటివారంతా ఆమె ప్రాథమిక హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. 'నన్ను అసలు వంట గదిలోకే అనుమతించలేదు. ఆహారం కూడా బయట నుంచి తెచ్చుకోవాలని బలవంత పెట్టారు. తల్లిగారింటి వాళ్లని కూడా కలవనివ్వలేదు. విడాకులు ఇవ్వాలని ఇబ్బందిపెడుతున్నారు' అని సదరు మహిళ ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఆరోపణలను ఆమె భర్త ఖండించారు. 'విడాకులు ఇవ్వాల్సివస్తుందనే కారణంతోనే ఆమె ఇవన్నీ సృష్టించారు' అని ఆమె భర్త తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. దీనిపై విచారణ చేసిన ధర్మాసనం అతనిపై వేధింపుల కేసును కొట్టివేసేందుకు అంగీకరించలేదు. ఇంట్లో ఆమె సాధారణ అవసరాలను కూడా తీర్చుకోనివ్వకుండా కట్టడి చేయడం కూడా మానసిక క్రూరత్వం కిందకే వస్తుంది అని పేర్కొంది. కానీ ఈ కేసులో ఆమె అత్తపై చేసిన ఆరోపణలు అస్పష్టంగా ఉన్నాయంటూ ధర్మాసనం కొట్టివేసింది.

## ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- ఆధునిక సాంకేతికత సాయంతోనూ కార్యక్రమాల అమలు
- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ




**విజయవాడ,ఏప్రిల్,8,(మనం బ్యూరో):** దేశంలో ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని.. వివిధ స్థాయిల్లో సమగ్ర, నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వైద్య పరిశోధనలను బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ అన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి గొల్లపూడిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించి.. ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య స్పృహ, వ్యాధుల గుర్తింపు పరీక్షలు, సకాలంలో చికిత్స తీసుకునేలా ప్రోత్సహించడం వంటి సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధి నిర్ధారణకు అనుసరిస్తున్న విధానాలతో పాటు టీబీ ముక్త్ భారత్ అభియాన్ - 100 రోజుల ప్రచార కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు.

కొత్తగా అందుబాటులోకి వచ్చిన పోర్టబుల్ ఎక్స్రే వ్యవస్థను పరిశీలించారు. టీబీని ప్రారంభ దశలోనే గుర్తించి, పూర్తి చికిత్స తీసుకోవడం ద్వారా పౌష్టికాహారం, మానసిక స్థైర్యంతో టీబీపై విజయం సాధించవచ్చని పుణ్య సలిలా శ్రీవాస్తవ పేర్కొన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ (సెంట్రల్ టీబీ డివిజన్) రఘురామ్ రావు, అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్రమణ్యేశ్వరి, జేడీ (ఎన్టీఈపీ) డా. రమేష్, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరిలో 86 శాతం

(మొదటి పేజీ తరువాయి)

74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది.

### అస్సాంలో 126 నియోజక వర్గాల్లో ఓటింగ్...

అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది.

## పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్

**ముంబయి,అమరావతి, (మనం ప్రత్యేక ప్రతినిధి):** ఏపీ పర్యాటకంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన రెండు రోజుల ముంబయి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. పర్యటనలో భాగంగా రెండో రోజు ముంబయిలోని గ్రాండ్ హయత్ హోటల్లో జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా (ఏఐఇఖిఅ- 2026) లో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం పాల్గొని పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా కీలక చర్చలు జరిపింది.ఏపీలో అపారమైన సృజనాత్మక శక్తి ఉందని, సినిమా పరిశ్రమ విస్తరణకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఘనమైన సాంస్కృతిక, చారిత్రక నేపథ్యం ఉందని గుర్తుచేస్తూ.. థియేటర్ ఆర్ట్స్, పద్యనాటకాలు, జానపద కళలు వంటి సాంస్కృతిక వారసత్వంతో పాటు రాష్ట్రంలోని సుందరమైన సముద్ర తీరాలు, కోటలు పర్యాటకులను కట్టిపడేస్తాయని అన్నారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి భారతీయ గ్రాండ్ కేనియన్గా గుర్తింపు పొందిన గండికోట వరకు రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం ఒక ప్రత్యేకతను కలిగి ఉందని, వీటిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇన్వెస్ట్మెంట్స్ అండ్ క్రియేటివ్ ఎకానమీ విభాగపు లీడ్ సత్య ప్రభ, సీనియర్ కన్సల్టెంట్ సాహితీ దివి పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అమరావతి,9,(మనం ప్రత్యేక ప్రతినిధి):** 9 ఏప్రిల్ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే పోషణ పక్వాడ 2026 కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్థానిక ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీల నుండి రెండు సంవత్సరాల లోపు చిన్నారులకు సరైన పోషకాహారం, ఆరోగ్యం, విద్యా విషయాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని, ఈ విషయంపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పిల్లలతో నేరుగా సంభాషించడం ద్వారా వారి తెలివితేటలను పెంపొందించడంపై తల్లిదండ్రులకు మార్గదర్శనం అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణ, ఆటపాటల ద్వారా పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఆటవస్తువులతో పాఠాలు బోధించడం, వారి ఐక్యూ స్థాయిని పర్యవేక్షించడం జరుగుతోందని తెలిపారు.

రాష్ట్రంలో మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారి వరకు సరైన పోషణ అందేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.

## ఆగని దాడులు

### కాల్పుల విమరణ ఒప్పందం అమలయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి)

అమలయ్యేంత వరకు.. తమ దేశానికి చెందిన యుద్ధనౌకలు, బలగాలు ఇరాన్ చుట్టూనే ఉంటాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. యుద్ధం ముగించే విషయంలో ఇరాన్‌తో పూర్తిస్థాయి ఒప్పందం కుదిరి అది అమల్లోకి వచ్చేంత వరకు మా యుద్ధ నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది, ఆయుధాల వంటివన్నీ ఇరాన్, దాని పరిసర ప్రాంతాల్లోనే మోహరించి ఉంటాయి. ఏదైనా కారణంతో ఈ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గనుక.. మునుపెన్నడూ చూడనంత స్థాయిలో మేం విరుచుకుపడతాం. ఈలోగా.. అమెరికా సైన్యం విశ్రాంతి తీసుకుంటూ, తమ తదుపరి మిషన్ కోసం ఎదురుచూస్తూ ఉంటుంది. ఇక, ఇరాన్ వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాలు ఉండకూడదు. హర్మూజ్ జలసంధిని తెరిచి, దాన్ని సురక్షితంగా ఉంచాల్సిందే'' అని ట్రంప్ తన ట్రూత్ పోస్ట్ లో రాశారు.

## 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి గ్లోబల్ ఎఐ సిటీగా విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా పేరుగాంచిన విశాఖపట్నం ఇకపై గ్లోబల్ స్థాయిలో ఎఐ సిటీగా అవతరించబోతోందని తెలిపారు. దేశంలోనే తొలి 1 గిగావాట్ ఎఐ హబ్గా విశాఖ రూపుదిద్దుకోవడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశను నిర్దేశిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సాంకేతిక అభివృద్ధిపై ఉన్న స్పష్టమైన విజన్ వల్లే గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి ఆకర్షితమవుతున్నాయని పల్లా కొనియాడారు. అలాగే మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, పట్టుదల, వేగవంతమైన కార్యాచరణ వల్లే ఈ భారీ పెట్టుబడి ఆంధ్రప్రదేశ్కు సాధ్యమైందని స్పష్టం చేశారు.ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్ర ప్రాంతం మొత్తం టెక్నాలజీ హబ్గా మారి, మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అనుభవం లభించి, ప్రపంచ స్థాయి అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణంతో గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నదని పల్లా తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా ఉత్తరాంధ్ర మొత్తం అభివృద్ధి దిశగా పయనిస్తూ, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలు వేగంగా విస్తరిస్తాయన్నారు.

## పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడం అనివార్యం!

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై ఉండవల్లి నివాసంలో మంత్రుల బృందం... సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు, అధికారులతో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. సోషల్ మీడియా దుష్ప్రభావానికి లోనుకాకుండా 13 నుంచి 16సంవత్సరాల పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. మహిళలభద్రతపై స్వయంసహాయ సంఘాల మహిళలకు కూడా అవగాహన కల్పిస్తామని తెలిపారు.వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు తమవంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఐటి చట్టంలోని సెక్షన్ - 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు, ఐ పీఆర్ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్, ఆకే రవికృష్ణ (ఐజీ, ఈగల్, ఇన్ చార్జ్, సైబర్ క్రైమ్), అదిరాజ్ సింగ్ రానా ఎస్పీ సైబర్ క్రైమ్,పి.కిరణ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్, ఐ పీఆర్), పి.జయరావు, చీఫ్ జనరల్ మేనేజర్ (సోషల్ మీడియా డిజిటల్ మీడియా, డిజిటల్ కార్పోరేషన్), ఒ.మధుసూదనరావు (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్, ఐ పీఆర్), ప్రాసిక్యూషన్ డైరెక్టర్ రామకోటేశ్వరరావు, మెటా డైరక్టర్ నటాషా జోగ్, యూట్యూబ్ పబ్లిక్ పాలసీ మేనేజర్ మీరా స్వామినాథన్, ఎక్స్ పబ్లిక్ పాలసీ ప్రొఫెషనల్ జప్రీత్ గ్రెవల్, షేర్ చాట్ పాలసీ హెడ్ తమోగా గోస్వామి, జోష్ ప్రాసెస్ మేనేజ్మెంట్ రామానుజన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నేతన్నకూ 'ఉచిత విద్యుత్' అందాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ చేనేతల కష్టాలను స్వయంగా చూశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి సైతం చేనేత కష్టాలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. అందుకే, అధికారంలోకి కూటమి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రూ.150 కోట్ల వ్యయంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేతన్నలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా అవుతుందన్నారు.

## నాడు వైసీపీలో విధ్వంసం నేడు సంక్షేమం, అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ గురించి ఆలోచన చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఓటు అభివృద్ధి వైపు ఉండాలి గాని, విధ్వంసం వైపు కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పనిచేసే, మేలు చేసే మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాల ముప్పు తిప్పలు పెట్టారని, పండించిన ధాన్యమును అమ్ముకోవాలంటేనే రాత్రింబవళ్లు పడిగాపులు పడాల్సి వచ్చేది అన్నారు. నేడు అటువంటి పరిస్థితులు లేవని స్వేచ్ఛగా ఇష్టం వచ్చిన మిల్లులో అమ్ముకోవచ్చని మంత్రి రామానాయుడు తెలిపారు.రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమలు క్యూ కడుతుంటే జగన్ ఓర్వలేకపోతున్నాడు. రాష్ట్రంలో విధ్వంశం సృష్టించి, అభివృద్ధి జరుగకుండా అడ్డుకునే ప్రయత్నం పేటిఎం బ్యాచ్ చేస్తుందన్నారు.5 ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే, సూపర్ సిక్స్ హామీలను చంద్రబాబు నెరవేరుస్తున్నారన్నారు.

## భాష ప్రవహించే నది లాంటిది! ఆ ప్రవాహం ఆగి పోతే భాష మృత ప్రాయమౌతుంది

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంటున్నాయని గుర్తు చేశారు. మాతృ భాష ఉనికిని దెబ్బతీసే విధంగా ఆంగ్ల భాష ను ప్రోత్సహించడం తగని పని అని ఆయన అన్నారు. ప్రాథమిక స్థాయిలో ఆంగ్ల భాషలో విద్యావిధానాన్ని వ్యతిరేకించడం అణగారిన వర్గాల ఎదుగుదలను హర్షించలేక పోవడమనే విధమైన ప్రచారాలు జరిగిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. మాతృ భాష ను ఆదరించలేని జాతి జీవించినా మరణించినట్లే లెక్క అని ఆయన అన్నారు. భాష ప్రవహించే నది లాంటిదని, ఆ ప్రవాహం ఆగి పోతే భాష మృతప్రాయమౌతుందని ఆయన పేర్కొన్నారు. అలా జరిగితే, నాగరికత పరిణామం తరువాతి తరాలకు తెలిసే అవకాశం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పరవస్తు చిన్నయసూరి తెలుగులో వ్రాసిన 'నీతి చంద్రిక' పుస్తకం తదుపరి ముద్రణకు నోచుకోక పోవడం దురదృష్టమన్నారు. దీని పై తెలుగు భాషాభిమానులందరూ ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు.

## హజ్ యాత్రకు పూర్తి ఏర్పాట్లు చేయండి


(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎండి ఫరూక్ షిబ్లీ లతో కలసి గన్నవరం లోని ఎస్ఎం కన్వెన్షన్ హాలులో హజ్ యాత్రికులకు శిబిరం ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం దేశంలో మొట్టమొదటిసారిగా హజ్ యాత్ర విజయవాడ ఎంబార్కేసన్ పాయింట్ నుండి ప్రారంభం అవుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు హజ్ యాత్ర శిబిరము ఎస్ ఎం కన్వెన్షన్ హాలులో సజావుగా నిర్వహించాలన్నారు. ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్ఎం ఫంక్షన్ హాల్ నుండి హజ్ యాత్రకు వెళ్లే బస్సులను జండా ఊపి ప్రారంభిస్తారన్నారు. విజయవాడ ఎంబార్కెషన్ పాయింట్ రావడానికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేశారన్నారు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. హాజీ యాత్రికులకు ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నా మన్నారు.హజ్ యాత్రికులకు శిబిరంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, భోజనము, వసతి తదితర అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు.

## ఇంటి పని, వంట పని చేసి పెట్టే 'పాంథర్'



# 'పని మనిషి' రోబో వచ్చేసిందోచ్..!!



**బీజింగ్, ఏప్రిల్ 9:** పొద్దున్నే లేచినప్పటి నుంచి రాత్రి నిద్రపోయే వరకు ఇంటి పనులతో ఇల్లాలు (ఆమె లేని పక్షంలో).. ఇంటాయన సతమతమవుతూ ఉండడం మనం నిత్యం చూస్తున్నదే. ఈ ఇంటి పని నుంచి విముక్తి లభిస్తే బాగుండునను కుంటాం. పని మనిషులను పెట్టుకుని కొంత మేర సహాయం పొందుతుంటాం. కానీ, వారు అన్ని పనులూ చేయలేరు. పైగా 'డుమ్మా'లు కొడుతూ మనను ఇబ్బందులు పెడుతుంటారు. కొన్ని చోట్ల అయితే, ఇలాంటి డుమ్మాల పని మనుషులు దొరకడం కూడా కష్టమే. ఇలాంటి అన్ని రకాల కష్టాల నుంచి గట్టెక్కించే 'పని మనిషి' రోబో వచ్చేసింది. చైనాకు చెందిన యునిక్స్ ఏఐ కంపెనీ. పాంథర్ పేరిట ఓ హ్యూమనాయిడ్ రోబోను ఆవిష్కరించింది. ఇది ఉదయం నిద్రలేపడం మొదలుకొని.. మళ్లీ నిద్రపోయే ముందు వరకు అన్ని పనులనూ స్వయంగా చేసి పెడుతోంది. ఈ పాంథర్ రోబో హోమ్ మేనేజర్గా వ్యవహరిస్తోంది. నిద్రలేపడం మొదలుకొని బెడ్ సర్దడం, బ్రెక్ఫాస్ట్ తయారు చేసి ఫుడ్ సర్వ్ చేయడమే కాదు.. ఆఫీసుకు వెళ్లేటప్పుడు లంచ్ బాక్స్ అందించి బై బై కూడా చెబుతోంది. మనం ఆఫీసుకెళ్లాక ఇంటి పనులు చక్కబెడుతోంది. ఇంటిని శుభ్రం చేసి.. పనులన్నీ పూర్తయ్యాక తనను తాను క్లీనింగ్ చేసుకోవడం విశేషం. ఈ రోబో 5 అడుగుల 3 అంగుళాల పొడవు, సుమారు 80 కిలోల బరువు ఉంటుంది. సింగిల్ ఛార్జ్‌తో 8 నుంచి 16 గంటల పని చేయగలదు. చక్రాలతో కూడిన బేస్ ఉండటంతో ఇంట్లోని గదుల్లో వేగంగా, స్థిరంగా పనులను చేస్తుంది. ఈ రోబోని చైనాలో కొన్ని ఇళ్లల్లో ప్రయోగాత్మకంగా పరిశీలించారు. ప్రస్తుతం గ్లోబల్ గా ఈ రోబో విక్రయాలను కంపెనీ ప్రారంభించింది.

# ఆడపిల్లల చదువు హక్కు మాత్రమే కాదు, సమాజ అభివృద్ధి దిశగా మేలి పునాది

- చిత్తూరులోని శ్రీమతి ఎన్.పి.సావిత్రమ్మ ప్రభుత్వ మహిళాకళాశాల స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ ఉపరాష్ట్రపతి
- మహిళా సాధికారత కోసం వాజ్ పేయి గారు కన్న కలల్ని ప్రధాని మోడీ సాకారం చేస్తున్నార్నన
- భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
- మహిళా విద్యే సమాజ అభివృద్ధికి మూలం: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, 9 ఏప్రిల్ 2026,మనం న్యూస్ :** ఆడపిల్లలు చదువుకోవడం అంటే ఒక హక్కు మాత్రమే కాదని, అది సమాజ అభివృద్ధి దిశగా మేలి పునాది అని, ఈ నేపథ్యంలో విద్యావంతులైన మహిళా సమాజానికి, సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరులోని శ్రీమతి ఎన్.పి.సావిత్రమ్మ ప్రభుత్వ మహిళాకళాశాల స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన, కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనాలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యేలు పూతలపట్టు కే మురళి మోహన్, చిత్తూరు గురజాల జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపరాష్ట్రపతి భవనాల నిర్మాణానికి విరాళిచ్చిన దాతలకు అభినందనలు తెలియజేసిన ఆయన, కళాశాలను స్థాపించిన 45 ఏళ్ళ తర్వాత కూడా శ్రీమతి ఎన్. పి.సావిత్రమ్మ కుటుంబ సభ్యులు ఈ కళాశాలకు తమ సహకారాన్ని అందిస్తుండటం ఆమె పట్ల వారికున్న అభిమానానికి, బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పూర్వ ఊప రాష్ట్రపతి మాట్లాడుతూ... మహిళా విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యమౌతుందని తద్వారా శిశుమరణాల రేట్లు తగ్గుదల, కుటుంబ ఆరోగ్యం మెరుగు, పిల్లల పోషణ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు విద్యా పరమైన అవకాశాల మీద సానుకూల ప్రభావం ఏర్పడి అనేక సమస్యలు పరిష్కారమౌతాయని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు సరైన అవకాశాలు కల్పించి గౌరవించినప్పుడే సౌభాగ్యం వెల్లివిరుస్తుందన్న వెంకయ్యనాయుడు, మహిళా సాధికారతను అనేక కోణాల్లో ఆలోచించి అర్థం చేసుకోవాలని సూచించారు. బేటీ బచావ్ - బేటీ పఢావ్ నినాదంతో భారత ప్రభుత్వం మహిళా సాధికారతే ధ్యేయంగా ముందుకు సాగుతుండటం అభినందనీయమన్న ఆయన, జనాభాలో 50 శాతం ఉన్న మహిళల సాధికారతే అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో మహిళా సాధికారత విషయంలో గణనీయమైన పురోగతి సాధించటం ఆనందదాయకమన్న ఆయన, అభివృద్ధి చెందుతున్న దేశాలు సైతం ఈ మార్గంలో పయనించాలని సూచించారు.

మహిళా సాధికారత విషయంలో అటల్ బిహారీ వాజ్ పేయి చేసిన కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించిన ముప్పవరపు వెంకయ్యానాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం బాలికలకు చదువుతో పాటు, అనేక విషయాల్లో ప్రోత్సాహం, తగిన గుర్తింపు ఇచ్చే దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా బిల్లు విషయంలో నరేంద్ర మోదీ చొరవను అభినందించిన ఆయన, మహిళలు సాధికారతతో తలెత్తుకుని సగర్వంగా నిలబడడమే శ్రీ మతి ఎన్.పి.సావిత్రమ్మ లాంటి మహిళామణులకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ, 2016లో ముస్సోరీలో ట్రైనింగ్ పూర్తి అయిన అనంతరం అప్పటి ఉపరాష్ట్రపతి హోదాలో వెంకయ్య నాయుడు తమ బ్యాచ్కు ఆతిథ్యం ఇచ్చిన సందర్భాన్ని స్మరించుకున్నారు. ఆ సందర్భంగా ఆయన ఇచ్చిన మార్గదర్శక సూచనలు ఇప్పటికీ తనను ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నారు. సావిత్రమ్మ డిగ్రీ కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, దాతల సహకారంతో సుమారు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన కొత్త హాస్టల్ భవనం ద్వారా 200 మంది విద్యార్థినులకు సురక్షిత వసతి కల్పించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత తమ విద్యాసంస్థలను మరవకుండా, సమాజం మరియు విద్యా రంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

చిత్తూరు నియోజకవర్గ శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ గారు మాట్లాడుతూ బీసీ హాస్టల్ నూతన భవన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవనీయులు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్ పి వెంకటేష్ చౌదరి చేపట్టిన బీసీ హాస్టల్ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఈ కొత్త భవనం విద్యార్థులకు మెరుగైన వసతులు అందించడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ హాస్టల్ నిర్మాణానికి రూ. 30 లక్షల నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ హాస్టల్ వారి విద్యాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ మాట్లాడుతూ గౌరవనియ మాజీ ఉపరాష్ట్రపతి మరియు దేశం గర్వించే వక్త అయిన ముప్పవరపు వెంకయ్య నాయుడు ధన్యవాదాలు తెలుపుతూ.

వెంకయ్య నాయుడు సభకు విచ్చేసిన ప్రతి సందర్భం ప్రజల్లో స్ఫూర్తి, ధైర్యం మరియు మనోబలాన్ని పెంచుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రమణ మహర్షి చెప్పిన ఉదాహరణను ప్రస్తావిస్తూ-అత్తరు దుకాణంలోకి వెళ్లినప్పుడు పరిమళం మనపై ఎలా ప్రభావం చూపుతుందో, అలాగే వెంకయ్య నాయుడు ప్రసంగం కూడా శ్రోతలపై గొప్ప ప్రభావం చూపుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ, సి పి డి సి మెంబర్ శైలజ తేజోమూర్తి, పి ఓ ఎస్ ఎస్ ఎ వెంకటరమణ, జిల్లా టూరిజం అధికారి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే మనోహర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి ఉషారాణి, కళాశాల ఉపాధ్యాయులు మరియు కళాశాల విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పారిశుద్ధ్యానికి టీటీడీ పెద్దపీట

- భక్తులకు నిరంతరాయంగా నాణ్యమైన పారిశుద్ధ్య సేవలు
- మొబైల్ వాటర్ ట్యాంకులతో శ్రీవారి సేవకుల ద్వారా తాగునీరు పంపిణీ
- టీటీడీ ఏర్పాట్లపై భక్తుల్లో సంతృప్తి



**తిరుమల, ఏప్రిల్ 09,మనం న్యూస్ :** తిరుమలలో భక్తుల ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పర్యావరణ పరిరక్షణకు టీటీడీ పెద్ద పీట వేస్తోంది. రోజుకు సగటున 80 వేల నుండి 1 లక్ష మంది భక్తులు సందర్శిస్తున్న నేపథ్యంలో సుమారు 4.5 చదరపు కిలోమీటర్ల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థంగా కొనసాగుతోంది.

**పారిశుద్ధ్య నిర్వహణ విధానం**

పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడానికి తిరుమల ప్రాంతాన్ని మూడు జోన్లుగా, ఏడు వార్డులుగా విభజించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. అలాగే డిఓ ట్రేడ్ లైసెన్సులను నియంత్రించి నో స్టాక్ - నో గోడౌన్ లైసెన్సులను జారీ చేయడం జరుగుతోంది. వార్డు-1లో శ్రీవారి ఆలయం పరిధిలో విభాగ సిబ్బంది ప్రత్యక్షంగా పనిచేస్తుండగా, వార్డు-2 నుండి 7 వరకు పారిశుద్ధ్య పనులు మూడు కాంట్రాక్ట్ సంస్థల ద్వారా నిర్వహిస్తున్నారు.

**సమర్థవంతంగా చెత్త సేకరణ**

తిరుమలలో చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు 9 టిప్పర్ వాహనాలు పనిచేస్తున్నాయి. రోజుకు సుమారు 45 ట్రిప్పులు చేసి, సుమారు 3,056 చెత్త బిన్స్ నుండి చెత్త సేకరణ జరుగుతోంది. అన్ని వాహనాలు కలిపి రోజుకు సుమారు 400 కిలోమీటర్ల మేరా ప్రయాణిస్తున్నాయి.

**2025 సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు**

బయోడిగ్రేడబుల్ వ్యర్థాలు: 16,689.04 మెట్రిక్ టన్నులు. నాన్ బయోడిగ్రేడబుల్ వ్యర్థాలు: 8,221.97 మెట్రిక్ టన్నులు. మొత్తం వ్యర్థాలు: 24,911.01 మెట్రిక్ టన్నులు.

**మరుగుదొడ్ల సదుపాయాలు**

తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వార్డు వారీగా విస్తృతంగా మరుగుదొడ్ల బ్లాకులు ఏర్పాటు చేశారు. మొత్తం శాశ్వత టాయిలెట్ బ్లాకులు: 210.సంస్థల టాయిలెట్లు: 130.తాత్కాలిక టాయిలెట్లు: 14. మొత్తం టాయిలెట్ బ్లాకులు: 354.

**మొబైల్ వాటర్ డ్రమ్స్ తో శ్రీవారి సేవకుల ద్వారా తాగునీరు పంపిణీ**

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే పలు ప్రాంతాల్లో మొబైల్ వాటర్ డ్రమ్స్ ద్వారా శ్రీవారి సేవకులతో తాగునీరు పంపిణీ చేయడం జరుగుతోంది. వేసవి ప్రారంభమవ్వడంతో భక్తులు తాగునీటికి ఇబ్బంది పడకుండా నేరుగా భక్తుల వద్దకే శ్రీవారి సేవకులు వెళ్లి తాగునీరు అందిస్తున్నారు.

**నీరు, ఆహార నాణ్యత పర్యవేక్షణ...**

టీటీడీ నీరు, ఆహార విశ్లేషణ ప్రయోగశాల 1981లో స్థాపించబడింది. ప్రస్తుతం ఎన్ ఎ బి ఎల్ గుర్తింపు పొందిన ఈ ల్యాబ్ భక్తులకు అందించే నీరు, ఆహారం నాణ్యతను కఠినంగా పరీక్షిస్తోంది. ప్రతిరోజూ లడ్డూ, అన్నప్రసాదం తయారీలో ఉపయోగించే పదార్థాల పరీక్షలు, నీటి నమూనాల విశ్లేషణ (రోజుకు సుమారు 20 నమూనాలు), నెలకు 1000-1200 నమూనాల పరీక్షలు, నెయ్యి నాణ్యత పరీక్షలకు ఆధునిక హెచ్ పి ఎల్ సి, జి సి యంత్రాలు వినియోగంలో ఉన్నాయి.

**కొత్త ఫుడ్ ల్యాబ్ ఏర్పాటు...**

భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ద్వారా ఇటీవల రూ.19.75 కోట్లతో అత్యాధునిక ఫుడ్ ల్యాబ్ ఏర్పాటు జరిగింది. ఆధునిక సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**నాణ్యమైన పారిశుద్ధ్య సేవలపై భక్తుల్లో సంతృప్తి...**

తిరుమలలో టీటీడీ ఆరోగ్య విభాగం అందిస్తున్న నాణ్యమైన పారిశుద్ధ్య సేవలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా టీటీడీ ఎప్పటికప్పుడు చెత్తను సేకరిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టడం, మరుగుదొడ్లను అనునిత్యం పరిశుభ్రంగా ఉంచడం వంటి చర్యలపై భక్తులు టీటీడీని ప్రశంసిస్తున్నారు.

తిరుమలకు విచ్చేసే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, తిరుమలలో పారిశుద్ధ్య, చెత్త నిర్వహణ, మరుగుదొడ్ల సదుపాయాలు, ఆహార భద్రతను టీటీడీ అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తోంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి, భక్తులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా టీటీడీ పని చేస్తోంది.

# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

## చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

**మచిలీపట్నం: ఏప్రిల్ 09,(మనం న్యూస్) :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో గురువారం జిల్లా పరిషత్ చైర్పర్సన్ అధ్యక్షతన ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఎంపీపీలు, జడ్పీటీసీలు,



ఉమ్మడి కృష్ణా జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సభ్యులు ప్రధానంగా తాగునీటి సమస్యలు, ప్రోటోకాల్, అధికారుల గైర్హాజరీ, నిలిచిపోయిన నిధులు తదితర అంశాలపై చర్చించారు.జిల్లా పరిషత్, మండల పరిషత్లకు రావాల్సిన సుమారు రూ.23 కోట్ల స్టాంప్ డ్యూటీ నిధులను విడుదల చేయకపోవడం వల్ల గ్రామీణాభివృద్ధి పనులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని చైర్పర్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంజూరైన రూ.20 కోట్ల అభివృద్ధి పనుల్లో, నిధుల కొరతతో రూ.14 కోట్ల పనులను నిలిచిపోయాయన్నారు. తక్షణమే పెండింగ్ నిధులను విడుదల చేసి స్థానిక సంస్థలకు న్యాయం చేయాలని కోరారు.



# తిరుమలలో సినీ తారలు, ప్రముఖుల సందడి

**తిరుమల, ఏప్రిల్ 09, మనం న్యూస్ :** తిరుమలలో సాధారణ భక్తులు పోటెత్తుతుండగా.. వీవీఐపీల తాకిడి కూడా పెరుగుతోంది. రోజువారిగా దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతుండగా..అదే స్థాయిలో ప్రముఖులు ఆలయాన్ని సందర్శించడానికి వస్తున్నారు. గురువారం తిరుమలలో సినీ సందడి నెలకొంది. దక్షిణాది లేడీ సూపర్ స్టార్ నయనతార, ఆమె భర్త ప్రముఖ దర్శకుడు విఘ్నేష్ శివన్ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ఎంపీ అప్పలనాయుడు కలిశెట్టి, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సినీ నటుడు సప్తగిరి, ఆంధ్రప్రదేశ్ పేపర్ లీడ్స్ కమిటీ చైర్మన్ రవీంద్ర బాబు తదితర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో నయనతార దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చున్నారు. ఆలయ అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి పట్టు వస్త్రం తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. నయనతార దంపతులు వచ్చారని తెలియడంతో భక్తులు, వారి అభిమానులు అక్కడికి చేరుకున్నారు. తమ అభిమాన నటిని దగ్గర నుంచి చూసేందుకు.. సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు.

# జిల్లాలో ఎస్ సి ల దాడులు, ప్రతిదాడులు తగ్గుముఖం పట్టాయి

- ఎస్.సి కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్

**తిరుపతి, ఏప్రిల్ 09,మనం న్యూస్ :** సమర్థవంతమైన జిల్లా కలెక్టర్ ఎస్ పి ల పర్యవేక్షణలో ఎస్. సి ల సమస్యల పరిష్కారం అవుతున్నదని, ఎస్ సి ల దాడులు, ప్రతిదాడులు తగ్గుముఖం పట్టాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్ సి కమిషన్ ఛైర్మన్ కె. ఎస్. జవహర్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లో షెడ్యూల్ కులాల పై వివక్ష, వేదింపుల పై నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వివక్షాపూరిత ఘటనలు తక్కువగా ఉన్నాయని, కొద్దిపాటి భూ వివాదాలు, ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ దాడులు, ప్రతిదాడులు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎస్. సి లకు సంబంధించి మొత్తం 68 కేసులు పెండింగ్లో ఉండగా, అందులో 18 ఎట్రాసిటీ కేసులు ఉన్నాయని వెల్లడించారు. వీటిని డివిజన్ ల వారీగా వర్గీకరించి త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో స్మశాన వాటికల నిర్మాణం చేపట్టి జిల్లాను మోడల్ జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొన్ని శాఖల్లో సమాచారం లోపం కారణంగా పనుల్లో ఆలస్యం జరుగుతోందని గుర్తించామన్నారు. ముఖ్యంగా పశుసంవర్ధక, వైద్య, విద్యా శాఖల్లో ఈ సమస్య ఉందని తెలిపారు. అలాగే 15 శాతం రిజర్వేషన్ల అమలులో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.







# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, ఏప్రిల్ 09,మనం న్యూస్ :** బెంగుళూరుకు చెందిన జి.విజయ్ హేమంత్ అనే భక్తుడు టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,00,104 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# మహిళల గౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు వైఎస్ఆర్సిపికి లేదు

**అమరావతి, ఏప్రిల్, 9, ( మనం ప్రతినిధి ) :** మహిళలను కవచంగా పెట్టుకుని రాజకీయ డ్రామాలు ఆడటం వైఎస్ఆర్సిపి నాయకుల నిత్యకృత్యంగా మారిందని ఆమె మండిపడ్డారు. నిజంగా మహిళల పట్ల గౌరవం ఉంటే, గతంలో జరిగిన అవమానాలపై ఎందుకు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా మహిళల గౌరవాన్ని తుంచిపారేసినప్పుడు నవ్వులు చిందించినవారే, ఇప్పుడు నకిలీ సెంటిమెంట్తో రోడ్లపైకి



రావడం ప్రజలను మోసం చేసే చీప్ నాటకమని ఆమె తీవ్రంగా ఎద్దేవా చేశారు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి , హోమ్ మంత్రి అనిత, అలాగే అమరావతి ఆడపడుచులను అవమానించినప్పుడు వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఆమె నిలదీశారు. కన్నతల్లి గురించి అసభ్య వ్యాఖ్యలు, సోషల్ మీడియాలో దారుణమైన పోస్టులు వచ్చినప్పుడు మౌనం పాటించినవారు, ఇప్పుడు చిన్న పదాన్ని కారణంగా చూపించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం వారి ద్వంద్వ వైఖరికి స్పష్టమైన ఉదాహరణ అని ఆమె విమర్శించారు. కేవలం 11 సీట్లు వచ్చినా కూడా వైఎస్ఆర్సిపి నాయకులకు బుద్ధి రాలేదని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. అమరావతిని రాజధానిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించగానే, జగన్కు మళ్లీ మావిగన్ గుర్తుకొచ్చింది అంటూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు.

# ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత



- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి ఏప్రిల్ 09,మనం న్యూస్:** ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యతని,మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అన్న క్యాంటీన్ ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ముందడుగు అనే పోస్టర్ ను జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ జగదీష్, కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ విడుదల చేసారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని సూచించారు. ప్రజలు సులభంగా విరాళాలు అందించేందుకు క్యూ ఆర్ కోడ్ సౌకర్యం ఏర్పాటు చేయబడిందని, అందరూ తమ మొబైల్ ఫోన్ల ద్వారా క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేసి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పేదలు, కార్మికులు, అవసరమైన ప్రతి ఒక్కరికీ తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ కార్యక్రమంను ప్రజలు విస్తృతంగా ఆదరించాలన్నారు. ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మిద్దాం అనే లక్ష్యంతో కొనసాగుతున్న ఈ మహత్తర కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ వేలాది మంది లబ్ధిదారులు లాభపడుతున్నారు.

సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే సంకల్పంతో ప్రభుత్వం అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు.

అన్న క్యాంటీన్ కార్యక్రమం ద్వారా ఆకలి సమస్యను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని, ఆకలి లేని సమాజం నిర్మాణం మన అందరి బాధ్యత అన్నారు.

# మహిళా రిజర్వేషన్లు చారిత్రాత్మకం

- వికసిత భారత్లో నారీశక్తి కీలకం: డా. ఏలూరి

**మార్కాపురం,ఏప్రిల్,8,(మనం న్యూస్):** దేశంలో మహిళలకు శాసనసభలు మరియు పార్లమెంట్లో రిజర్వేషన్ కల్పించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా దేశ రాజకీయ వ్యవస్థ మరింత సమగ్రతను సంతరించుకుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో నారీశక్తి భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. మహిళల సామర్థ్యాన్ని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం ద్వారా దేశం ఆర్థిక, సామాజిక రంగాల్లో వేగంగా ఎదుగుతుందని తెలిపారు. మహిళల శక్తిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా వికసిత భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



## యుద్ధ విషాద యోగం

మధ్య ప్రాచ్య యుద్ధం
మండలం రోజులు సాగింది
కురుక్షేత్ర సంగ్రామం మధ్యలో
అర్జునుని విషాద యోగమన్నట్లు!
యుద్ధ పిపాసుల జ్ఞానోదయమా
హితులు బంధువులు మిత్రులు
అన్యం పుణ్యం ఎరుగని చిన్నారుల
ఆర్తనాదాల భయానక దృశ్యాలా!
ఇంధనాలు అందక
ప్రపంచ జీవన చోదక రథ చక్రాలు
కదలక మొరాయిస్తున్నందుకా!
భస్మాసుర హస్తమవుతుందని
భయమా!
ఇది భీరువు గంభీరమా !
ఇది తాత్కాలిక విషాద యోగమా!
యుద్ధం ధర్మసంస్థాపనార్థమని
దుష్టులను శిక్షించడానికని
గీతా సారం బోధపడితే
అర్జునుడు తేరుకొని యుద్ధం చేసినట్లు
యుద్ధం ఏ హేతువు సాకుతో నైనా
కొనసాగినా ఆశ్చర్యం లేదు
ఇది యుద్ధ విషాద యోగం !

**- పల్లోళ్ళ బక్కారెడ్డి**
9705315250

## విరామ రహస్యం?

అన్ని దేశాలు పండగ చేసుకుంటున్నాయి
ఊపిరి పీల్చుకుంటున్నాయి
యుద్ధం ఆగిపోయిందని
రేపటి సూర్యోదయం చూస్తామని!
అంతా వట్టిదే!
శత్రువులిద్దరు యుద్ధ విరామ సమయంలో
ప్రపంచం కండ్లుగప్పి ఉన్మాదులై
ఆయుధాలు కొనగోలు చేస్తారు
క్షిపణుల పరీక్షలు చేస్తారు
యుద్ధానికి బలం బలగంగా !
పేరుకే ప్రకటన !
మళ్లీ యుద్ధం భూమి తిరుగుడు ఆగిపోయేలా
కావచ్చు !
యుద్ధ విరామం ప్రకటన ఒక ఇంద్రజాలం
గద్దలు రాబందులు సమావేశంలో ఉన్నాయి
భవిష్యత్తులో తమ తిండికి ఢోకా లేదని !!

**- కందాళై రాఘవాచార్య**
8790593638

## ఎవరు గెలవలేదు ఎవరు ఓడలేదు..

ఎట్టకేలకు అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ గాడిన పడ్డాయి. కాల్పుల విరమణకు అమెరికా అంగీకారం తెలిపిన తరువాత ఇరాన్ కూడా సమ్మతించింది. ఇజ్రాయెల్ మాత్రం లెబనాన్ పై దాడి చేయడం మంచిది కాదు. ఇజ్రాయెల్ దాడిలో బీరుట్‌లో బాంబుల వర్షం కురిసింది. దాదాపు మూడు వందలకు పైగా మృతి చెందారు. ఇది ఇరాన్‌ను తీవ్రంగా కలచివేసింది. ఇది ఇలా ఉండగా ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై క్షిపణులతో, డ్రోన్లతో దాడులు కొనసాగించింది. ఒక ప్రక్క చర్చలు అంటూ దాడులు నిరంతరం జరగటం అయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. కాల్పుల విరమణ ఒప్పందంలో ఇజ్రాయెల్‌కు వర్తించదని నేతన్యాహూ చెప్పడం గమనార్హం. పాక్ ప్రధాని షేహబాజ్ షరీఫ్ శాంతి ప్రయత్నం చేయడం విశేషం. అమెరికా ఇచ్చిన హామీపై తమకు నమ్మకం లేదని ఇరాన్ స్పష్టం చేసింది.

మా వేలు ట్రిగ్గర్ పైనే ఉందని, ఏ క్షణంలో నైనా అది పేలవచ్చని ఇరాన్ పేర్కొంది. అందుకే హార్ముజ్ పై ఇరాన్ పట్టు వీడలేదు. ఇరాన్ సూచించినట్లు నౌకలపై రుసుము వసూలు చేస్తామని తమ పది సూత్రాల ప్రణాళికలో పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ దాడులు నిలిపివేయాలని ఇరాన్ కోరింది. దీనికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒప్పుకోవటంతో కాల్పుల విరమణ సాధ్యమై, శాంతికి మార్గం సుగమమైంది. ఈ నెల పదవ తేదీ అంటే శుక్రవారం ఇస్లామాబాద్‌లో అమెరికా, ఇరాన్ చర్చలు జరుగుతాయాని, సాధ్యమైనంత వరకు శాంతి కోరుకుంటామని అటు అమెరికాను ఇటు ఇరాన్ ఒప్పిస్తామని ధీమాగ పాక్ ఉంది. అమెరికా దాడులు చేయనంత వరకు తాము కూడా చేయమని ఇజ్రాయెల్ ప్రకటించినట్లు భోగట్ట. అమెరికా, ఇరాన్ సమన్వయ పరిచేందుకు, చర్చలలో పాల్గొనటానికి ఇరాన్ తరపున ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ గలీ బఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ పాలు పొందుతారు. అమెరికా తరపున ఉపాధ్యక్షుడు వాన్స్, ట్రంప్ రాయబారి విట్కాఫ్, సలహాదారు కుషనర్ మొదలగు వారు. వీరితో చర్చలకు ఒక పరిష్కారం కనుగొంటామని పాక్ ఆత్మ విశ్వాసంతో ఉంది. మొత్తానికి ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అనే మీ మాంస రాకూడదు. మేమే గెలిచాం అని అమెరికా, కాదు మేమే గెలిచాం అని ఇరాన్ అనకూడదు. శాంతి గెలిచింది అన్న మాటే వినపడాలి. చర్చలకు అమెరికా, ఇరాన్ అంగీకరించడంతో ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో అక్కడి ప్రజలు హర్షం వెలిబుచ్చారు. అయితే ఇజ్రాయెల్ సైంధవుడిలా అడ్డు పడటం, నెతన్యాహూ ప్రకటన మళ్ళీ మేము ఏ క్షణంలో నైనా దాడులు చేస్తామని చెప్పటం అందోళన కలిగిస్తోంది. అమెరికా, ఇరాన్ కాల్పుల విరమణ పై ఇజ్రాయెల్‌కు ముందే సమాచారం ఉందని, మా నిబంధనలో ఏది తిరస్కరించిన మేము దాడులకు పాల్పడతామని నెతన్యాహు హెచ్చరికగా ఉంది. అయితే అమెరికా, గట్టిగా చెబితే నెతన్యాహు వింటాడని ఒక ప్రచారం ఉంది. యుద్ధం లో గల్ఫ్ దేశాలు ఇరాన్ కంటే ఎక్కువ నష్ట పోయాయి. గల్ఫ్ దేశాలలో బహరైన్, సౌదీ, కువైట్, యూఏఈ దేశాలు ఇరాన్ క్షిపణులు, డ్రోన్ దాడులతో తీవ్రంగా దెబ్బ తిన్నాయి. విశ్వంలో అతి పెద్ద శాంతి ఒప్పందం కుదురుస్తామని పాక్ ఆశగా ఉంది.

ఏతా వాత కాల్పులకు కాస్త విరామం దొరకటం కొంత ఉపశ మనం దొరకటం, ఈ విరామం శాశ్వతంగా నిలబడాలి అని కోరుకుందాం.

**- కనుమ ఎల్లారెడ్డి**
9391523027

# అంతరించిపోతున్న చిరుధాన్యాల సాగు



తెలంగాణ ప్రాంతం భౌగోళిక స్వభావం, వాతావరణ లక్షణాలు, మట్టి నిర్మాణం అన్నీ కలిపి చూస్తే ఇది సహజంగా ఆరుతడి పంటలకు అనుకూలమైన భూభాగంగా గుర్తించబడుతుంది. తక్కువ వర్షపాతం, ఎండల తీవ్రత, భూగర్భ జలాల పరిమిత వినియోగం వంటి పరిస్థితుల్లో ఇక్కడి రైతులు శతాబ్దాలుగా ప్రకృతికి అనుగుణంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నారు. జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, ఉలువలు, కందులు, శనగలు, వేరుశెనగలు వంటి పంటలు ఈ భూమిలో జీవనాధారంగా మాత్రమే కాకుండా ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, సామాజిక స్థిరత్వానికి మూలస్థంభాలుగా నిలిచాయి. ఈ పంటలు తక్కువ నీటితో పెరిగే గుణం కలిగి ఉండటం, వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటం, మట్టి సారాన్ని కాపాడటం, పర్యావరణానికి హాని కలిగించక పోవడం వంటి లక్షణాలతో తెలంగాణ వ్యవసాయానికి సమతౌల్యాన్ని కల్పించాయి. అంతేకాకుండా ఈ పంటలు మన శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఖనిజాలు, శక్తిని సమృద్ధిగా అందించేవి. గ్రామీణ ప్రజల ఆరోగ్యస్థితి బలంగా ఉండటానికి ఇవే ప్రధాన కారణాలు.

అయితే 2014 తర్వాత వ్యవసాయ విధానాల్లో వచ్చిన మార్పులు ఈ సంప్రదాయ వ్యవస్థను పూర్తిగా మార్చేశాయి. వరి పంటకు అధిక ప్రోత్సాహం, నీటి వనరుల విస్తరణ, మార్కెట్ సౌకర్యాల అసమానతలు, వినియోగపు అలవాట్ల మార్పు వంటి అనేక కారణాలు కలిసి చిరుధాన్యాల సాగును తగ్గించాయి. ప్రస్తుతం ఈ పరిస్థితి వ్యవసాయ రంగాన్ని మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యాన్ని, పర్యావరణ సమతౌల్యాన్ని, రైతుల ఆర్థిక స్థితిని ప్రభావితం చేస్తోంది.

2014 కాలానికి ముందు తెలంగాణలో వ్యవసాయ వ్యవస్థ ఒక సమతౌల్య నిర్మాణాన్ని కలిగి ఉండేది. వరి పంట సుమారు 57% ప్రాంతంలో సాగు చేయబడుతుండగా, మిగిలిన 43% ప్రాంతంలో చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు విస్తృతంగా సాగు అయ్యేవి. ఈ విధమైన పంటల విభజన రైతులకు ప్రమాద నివారణలో సహాయపడేది. ఒక పంట విఫలమైనా, ఇతర పంటలు ఆదాయం ఇవ్వగలిగే విధంగా వ్యవస్థ ఉండేది. ఇది ప్రకృతి అనుకూల వ్యవసాయానికి ఒక ఉత్తమ ఉదాహరణగా నిలిచింది.

తెలంగాణలో నీటి వనరుల విస్తరణతో ఎండప్రాంతాలు కూడా వరి సాగుకు అనుకూలమయ్యాయి. రైతులు నీటి లభ్యతను ఆధారంగా తీసుకుని వరి పంటను పెద్ద ఎత్తున సాగు చేయడం ప్రారంభించారు. పంటకు ముందుగానే కొనుగోలు భరోసా ఉండటం వల్ల రైతులు ఆర్థికంగా స్థిరంగా ఉండగలిగారు. విద్యుత్ సౌకర్యంతో బోర్‌వెల్ సాగు పెరిగింది. రైతులు అధిక నీటిని వినియోగిస్తూ వరి సాగు చేయడం ప్రారంభించారు. మరోవైపు చిరుధాన్యాలకు సరైన మార్కెట్ లేకపోవడం రైతులను నిరుత్సాహపరిచింది. వినియోగపు అలవాట్ల మార్పు కూడా వ్యవసాయంపై ప్రత్యక్ష ప్రభావం చూపింది.



జొన్నలు 15% నుండి 3% కు తగ్గాయి. రాగులు 8% నుండి 2% కు పడిపోయాయి. సజ్జలు, కొర్రలు 10% నుండి 2% కు తగ్గాయి. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు కాదు. ఒక సంస్కృతి క్షీణతకు సంకేతాలు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ పంటలు కనుమరుగవుతున్నాయి. విత్తన సంపద కూడా నశించే దశలో ఉంది. రైతులు సంప్రదాయ విత్తనాలను కోల్పోతున్నారు.

చిరుధాన్యాలు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందిస్తాయి. ఇవి లేకపోవడం వల్ల రక్తహీనత, అలసట, మధుమేహం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. పిల్లల్లో ఎదుగుదల మందగిస్తోంది. యువతలో శక్తి తగ్గుతోంది. సమాజ ఆరోగ్యం క్షీణిస్తోంది.

పోషకాహార లోపం పెరుగుతుంది. రైతుల ఆదాయం తగ్గుతుంది. చిరుధాన్యాలు పూర్తిగా అంతరించి పోవచ్చు. చిరుధాన్యాలకు ధర భరోసా కల్పించాలి. రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో చేర్చాలి. పాఠశాల భోజనాల్లో వినియోగం పెంచాలి. మార్కెట్ సౌకర్యాలు అభివృద్ధి చేయాలి. నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేయాలి. తెలంగాణ వ్యవసాయం సుస్థిరంగా ఉండాలంటే చిరుధాన్యాల పునరుద్ధరణ అత్యవసరం. ఇది కేవలం వ్యవసాయ సమస్య కాదు. ఇది ఆరోగ్యం, పర్యావరణం, ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన సమగ్ర సమస్య. ప్రభుత్వం, రైతులు, సమాజం కలిసి పనిచేస్తే మాత్రమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

తెలంగాణలో చిరుధాన్యాల పునరుద్ధరణ కోసం ప్రభుత్వ స్థాయిలో తీసుకోవలసిన చర్యలు అత్యంత కీలకంగా మారాయి. వ్యవసాయ విధానాలు ఏ పంటను ప్రోత్సహిస్తాయో అదే పంట రైతుల వద్ద విస్తరించే పరిస్థితి ఉన్నందున, చిరుధాన్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం అవసరం. ఇప్పటి వరకు వరి పంటకు లభించిన మద్దతు, కొనుగోలు భరోసా, నిల్వ సదుపాయాలు వంటి అన్ని అంశాలు చిరుధాన్యాలకు కూడా అందించాలి.

ప్రభుత్వ పథకాలలో చిరుధాన్యాలను చేర్చడం కూడా అత్యంత అవసరం. ప్రజలకు అందే ఆహార పంపిణీ వ్యవస్థలో ఈ పంటలను చేర్చితే వినియోగం పెరుగుతుంది. పాఠశాల భోజన పథకాలు, ఆసుపత్రుల ఆహార విధానాలు వంటి వాటిలో చిరుధాన్యాలను వినియోగించడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు కూడా పెరుగుతాయి.

చిరుధాన్యాల సాగు పునరుద్ధరణలో రైతుల అవగాహన అత్యంత కీలకం. రైతులకు పంటల ఎంపిక, విత్తనాల ఎంపిక, సాగు పద్ధతులు, నీటి వినియోగ నియంత్రణ, సేంద్రియ విధానాలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలి. విజయవంతంగా చిరుధాన్యాలు సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా చూపించడం ద్వారా ఇతర రైతులను ప్రేరేపించవచ్చు. చిరుధాన్యాల విస్తరణలో మార్కెట్ వ్యవస్థ ఒక ప్రధాన అంశం. రైతు పండించిన పంటకు సరైన ధర లభించకపోతే అతను ఆ పంటను సాగు చేయడానికి ఆసక్తి చూపడు. అందుకే చిరుధాన్యాలకు ప్రత్యేక మార్కెట్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. రైతు బజార్లు ఏర్పాటు చేసి నేరుగా వినియోగదారులకు అమ్మే అవకాశాలు కల్పించాలి. ప్రాసెసింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే పంటలకు విలువ పెరుగుతుంది. ఉదాహరణకు జొన్న పిండి, రాగి మాల్ట్, సజ్జల పదార్థాలు వంటి ఉత్పత్తులను తయారు చేసి విక్రయిస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది.

చిరుధాన్యాల పునరుద్ధరణలో వినియోగదారుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైనది. గతంలో ప్రజలు తమ ఆహారంలో జొన్నలు, రాగులు, సజ్జలను ఎక్కువగా ఉపయోగించేవారు. కానీ ప్రస్తుతం అన్నం ఆధారిత ఆహారం పెరగడం వల్ల ఈ పంటల వినియోగం తగ్గిపోయింది.

వరి పంటల విస్తరణ వల్ల ఏర్పడుతున్న పర్యావరణ సమస్యలను తగ్గించడానికి చిరు,దాన్యాలు ఒక ఉత్తమ ప్రత్యామ్నాయంగా నిలుస్తాయి. వాతా వరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం వీటికి ఉంది. కాబట్టి భవిష్యత్తులో సుస్థిర వ్యవసాయం కోసం ఈ పంటలు అత్యంత అవసరం.

తెలంగాణలో వ్యవసాయం భవిష్యత్తు చిరుధాన్యాల పునరుద్ధరణపై ఆధారపడి ఉంది. ప్రభుత్వం, రైతులు, శాస్త్రవేత్తలు, సమాజం కలిసి పనిచేస్తే మాత్రమే ఈ మార్పు సాధ్యమవుతుంది. ఇంకా ఒక ముఖ్యమైన అంశం సమాజ ఆరోగ్యం. చిరుధాన్యాలు పోషక విలువలతో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫైబర్ వంటి ముఖ్యమైన పదార్థాలను అందిస్తాయి. కానీ వరి, గోధుమలపై అధిక ఆధారపడటం వల్ల ఈ పోషకాలు ఆహారంలో తగ్గిపోతున్నాయి. దీని ఫలితంగా రక్తహీనత, అలసట, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయి.

ఇక వినియోగదారుల పాత్ర కూడా కీలకమే. కుటుంబ స్థాయిలోనే చిరుధాన్యాలను ఆహారంలో చేర్చే ప్రయత్నం చేయాలి. ఆరోగ్యంపై అవగాహన పెంచాలి. సంప్రదాయ ఆహార విధానాలను తిరిగి తీసుకురావాలి. ఇది కేవలం ఆరోగ్యానికి మాత్రమే కాకుండా వ్యవసాయానికి కూడా మద్దతు ఇస్తుంది.

చిరుధాన్యాలు పూర్తిగా కనుమరుగైతే ఆహార వైవిధ్యం కూడా తగ్గిపోతుంది. ఇది ఆహార భద్రతకు ప్రమాదకరం. ఒకే రకమైన పంటలపై ఆధారపడే వ్యవస్థలో చిన్న మార్పు కూడా పెద్ద సంక్షోభానికి దారి తీస్తుంది. కాబట్టి 2050 నాటికి తెలంగాణలో పరిస్థితి సుస్థిరంగా ఉండాలంటే ఇప్పటి నుంచే మార్పులు తీసుకురావడం అత్యవసరం.

సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రస్తుత విధానాలు అలాగే కొనసాగితే 2050 నాటికి నీటి సంక్షోభం, పర్యావరణ అసమతౌల్యం, పోషకాహార లోపం, రైతుల ఆర్థిక క్షీణత వంటి సమస్యలు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది. అయితే సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటే ఈ పరిస్థితిని మార్చడం కూడా సాధ్యమే. భవిష్యత్తు భద్రత నేటి చర్యలపై ఆధారపడి ఉంటుంది.

**- డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి**

## కూటమి ప్రభుత్వంలోనే రైతులకు మేలు
### మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్



**పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధిః** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలోనే మేలు జరిగే కార్యక్రమాలు అమలు అవుతున్నాయని రైతులంతా ఆనందంతో ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూటమి నాయకులు, అధికారులు కలిసి ప్రారంభించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు అయినా ఈ కేంద్రంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, వ్యవసాయ శాఖ జెడి వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై జిల్లా అధికారి ఇబ్రహీం, వ్యవసాయ శాఖ ఏడి మురళీకృష్ణ, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు ఉన్నమట్ల కబర్ది, పాముల రజనీ కుమార్, కలిదిండి రామచంద్ర రాజు, పెనుమత్ససత్యనారాయణ రాజు, అంగర వీరభద్ర కుమార్, ఇంటి శ్రీరాములు, మేడిది జాన్ రాజు, కామిశెట్టి రంగారావు, పెనుమత్స శ్రీనివాసరాజు , ఎల్లపు లోకేష్, కౌరు సందీప్, బోడపాటి వెంకటనారాయణ, వడ్డే సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలి
### సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్

**కుకునూరు ,ఏప్రిల్ 9(మనం న్యూస్) :** గ్రామ రెవెన్యూ సహాయకులకు మినిమం పే స్కేల్ అమలు చేసి ప్రమోషన్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కుకునూరు తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19,359 మంది వీఆర్ఏలు రెవెన్యూ వ్యవస్థలో దిగువ స్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిత్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తక్కువ వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2018లో అప్పటి ప్రభుత్వం వేతనాలను



రూ.6,500 నుండి రూ.10,500లకు పెంచి, డిఏ కూడా ఇచ్చినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం వేతనాలను పెంచకపోగా డిఏను కూడా ఉపసంహరించి రికవరీ చేయడం వీఆర్ఏలపై అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు,వీఆర్ఏ యూనియన్ కార్యదర్శి కురాకుల మోహన్ రావు, వి.ఆర్.ఏ లు భూక్య చందు,ఇరకం రాజు,మధు,శ్రీనాద్, మారుతి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే

**జగ్గంపేట ఏప్రిల్ 9: (మనం న్యూస్)ః** జగంపేట మండలం రాజపూడి హై స్కూల్ లో జగ్గంపేట ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆకస్మిక తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలతో, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రాజపూడి హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు ఉప్పలపాటి బుల్లెబ్బు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, నండ్ల చిరంజీవి బత్తుల వెంకన్న, ముమ్మన దుర్గ, కందుల సత్యనారాయణ, పి అచ్చారావు హై స్కూల్ హెచ్ఎం కే సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**కుక్కునూరు, ఏప్రిల్ 09(మనం న్యూస్)ః** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఏండీ వేమూరి రాధాకృష్ణ మహిళల పట్ల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, రాధాకృష్ణ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ కుక్కునూరు పోలీస్టేషన్లో గురువారం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర రాజేష్ మాట్లాడుతూ, మహిళలన్న గౌరవం లేకుండా రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యల పై వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మహిళలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల ఉపాధ్యక్షుడు రాయి సత్యనారాయణ, నాయకులు రావు వినోద్, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం

**గోకవరం ఏప్రిల్ 9(మనం న్యూస్)ః** జగ్గంపేట మండలం రంపయర్రం పాలెం గ్రామంలో ఇటీవల కుంజాల రఘుపతి,కుటేటి దుర్గారావు లకు చెందిన రెండు తాటాకు ఇల్లులు అగ్ని ప్రమాదం జరిగి కాలిపోయాయి.అందులో భాగంగా వాళ్ల యొక్క వస్తువులు, దుస్తులు, బంగారం,వెండి మిగతా అన్ని వస్తువులు దగ్ధమయ్యాయి. ఈ యొక్క విషయం తెలుసుకున్న జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సంఘటన స్థలానికి చేరుకుని వారి కుటుంబాలను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తోట్టా సత్యనారాయణ, వైసిపి సీనియర్ నాయకులు దొడ్డ విజయ్, పాటి సత్తిబాబు, కసిరెడ్డి సతీష్, నరుకుల వెంకటేశ్వరరావు, బత్తిన రామస్వామి, నక్క శ్రీకాంత్,బత్తిన ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల పోషణతో రైతులకు అదనపు ఆదాయం



- **ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నరసాపురం, ఏప్రిల్ 9 (మనం న్యూస్)ః** పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం మండలం పసలదీవి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గురువారం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం ద్వారా గ్రామీణ రైతుల ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్ నియోజకవర్గ, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.



## ఏబిఎన్ రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలి

- **మాజీ మంత్రి తోట నరసింహం**

**జగ్గంపేట ఏప్రిల్ 9(మనం న్యూస్)ః** ప్రముఖ మీడియా ఏబిఎన్ ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్లో 4,4,2026 తేదీన ప్రసారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్కే కార్యక్రమంలో ఆరోపణ చేశారని స్త్రీలను అవమానపరిచి విధంగా మాట్లాడారని అసత్య, అవమానకర , దోషణాత్మక, దురుద్దేశం పూర్వక వాక్యాలను మాట్లాడారని వాటితో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మరియు కార్యకర్తల భార్యలను నీచాతి నీచంగా దుర్భాషలాడుతూ ఏబీఎన్ టెలివిజన్ ఛానల్లో ప్రచారం చేశారని వీటిని తీవ్రంగా ఖండిస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, మాజీ ఎంపీ మరియు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం కాకినాడ జిల్లా జగ్గంపేట గ్రామం స్థానిక పోలీస్ స్టేషన్ మెయిన్ రోడ్ లో గురువారం ఉదయం కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేసి స్థానిక పోలీస్ వారికి ఏబీఎన్ రాధాకృష్ణను అరెస్ట్ చేయాలని వినతి పత్రం అందజేశారు.

## కామ్రేడ్ భరద్వాజ ఆదర్శంగా నిలిచారు

- **కేత గోపాలం,జక్కం శెట్టి సత్య**

**ఆచంట ఏప్రిల్ 9 మనం న్యూస్ :** కామ్రేడ్ వత్సవాయి భరద్వాజ తాను జీవితాంతం కమ్యూనిస్టుగా జీవిస్తూ తన కుటుంబాన్ని ఉద్యమాలవైపు నడిపించారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతగోపాలం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ అన్నారు వత్సవాయి 33వ వర్ధంతి



కామ్రేడ్ కొప్పిశెట్టి వీరన్న 39 వ వర్ధంతి వేడుకలు సిపిఎం మండల కార్యదర్శి ఈ మోహన్ రావు అధ్యక్షతన గురువారం కరుగోరుమెల్లి గ్రామంలో స్థూపాల వద్ద వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు కామ్రేడ్స్ మాట్లాడుతూ ఇండియన్ నేవీలో పనిచేసే అగ్రిమెంట్ పూర్తి అయిన అనంతరం ఉద్యోగ విరమణ చేసి కామ్రేడ్ అల్లూరి ఆర్ సత్యనారాయణ రాజు స్ఫూర్తితో సిపిఎం పార్టీలో చేరి క్రమశిక్షణతో భరద్వాజ నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలుపురి బుల్లబ్బాయి బండి రంగారావు గుత్తుల రంగారావు ముందూర్తి శ్రీనివాసరావు కత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వార్డుల ప్రసిడెంట్‌లతో మీటింగ్

- **మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ**

**పిఠాపురం మనం న్యూస్ః** పిఠాపురం నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొట్టమొదట గా పిఠాపురం మున్సిపాలిటీ 30 వార్డుల ప్రెసిడెంట్ లతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ గారు మాట్లాడుతూ, ఏదైతే ఆవిర్భావ దినోత్సవం రోజున, 30 వార్డులో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ దిమ్మల దగ్గర అందరు కూడా కలిసికట్టుగా జెండా ఎగుర వేశారు, ఈ కార్యక్రమంలో బొజ్జ సతీష్, కోరుప్రోలు శ్రీను,కొండేపూడి ప్రకాష్,పిల్లి చిన్న,మసకపల్లి రాజ,గంగా భవాని,నగేష్,రాయుడు శ్రీను, మట్టా గణేష్,వియ్యపు రమణ రాజు,పాపారావు,ఆలపు సూరిబాబు, బాల, రావుల రవి,ఆలం దొరబాబు మరియు తదితరు మరి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఓపెన్ 2026:మూడు షాట్ల ఆధిక్యంతో ఖలిన్ జోషీ ముందంజ

**విశాఖపట్నం, ఏప్రిల్ 9 మనం న్యూస్:** విశాఖపట్నంలోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్లో జరుగుతున్న 1 కోటి రూపాయల ఆంధ్ర ఓపెన్ 2026 టోర్నమెంట్లో ఖలిన్ జోషీ మూడో రౌండ్లో వన్-అండర్ 70 స్కోరు నమోదు చేసి, సెవెన్-అండర్ 206 తో మూడు షాట్ల ఆధిక్యాన్ని సాధించాడు .బెంగళూరుకు చెందిన 33 ఏళ్ల ఖలిన్ (68-68-70), ఆరుసార్లు విజేతగా నిలిచిన అనుభవం ఉన్న క్రీడాకారుడు , ఈ వారం డిపి వరల్ పీజీటీఐ ఈవెంట్లో 68, 68 స్కోర్లతో అద్భుతమైన ఆరంభం చేసిన అనంతరం తుది రౌండ్లోకి పటిష్టమైన ఆధిక్యంతో అడుగుపెట్టాడు .దుబాయ్కు చెందిన యాష్ మజ్ముదార్ (71-69-69), ఢిల్లీకి చెందిన రషీద్ ఖాన్ (70-72-67) ఫోర్-అండర్ 209 తో రెండో స్థానంలో సమఉజ్జీలుగా నిలిచారు. మజ్ముదార్ 69 స్కోరు నమోదు చేయగా, రషీద్ 67తో ఆ రోజు అత్యుత్తమ రౌండ్ ఆడి పోటీలోకి దూసుకొచ్చారు.పీజీటీఐ తన అంబ్రెల్లా పార్ట్‌నర్ డీపీ వరల్డ్కు, టూర్ పార్ట్‌నర్లయిన అమూల్, యాక్సిస్ బ్యాంక్, క్యాంపా, అమృతాంజన్ ఎనర్లైట్, కళ్యాణి, గోల్ఫ్ ప్లస్ మంత్లీ, గోల్ఫ్ డిజైన్ ఇండియాకు టూర్ నిర్వహించడంలోఅందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపింది. ఆంధ్ర ఓపెన్ 2026కు హోస్ట్




వెన్యూగా ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్,ఈవెంట్ పార్ట్‌నర్గా ఆంధ్రప్రదేశ్ గోల్ఫ్ అసోసియేషన్ వ్యవహరిస్తున్నాయి.ప్రారంభంలో వరుసగా మూడు త్రీ-పట్లతో తడబడిన జోషీ, ఏడో హోల్లో పిన్ నుండి కొన్ని అంగుళాల దూరంలో అప్రోచ్ షాట్ వేసి టాప్-ఇన్ బర్డీ సాధించి పుంజుకున్నారు. అనంతరం పార్-5 12వ హోల్లో 15 అడుగుల పట్ సింక్ చేసి ఈగిల్ నమోదు చేశారు.'నా ఆట బాగా మొదలవలేదు, కానీ నేను సహనంగా ఉండి నా బాల్-స్ట్రైకింగ్ నమ్మకంతో ఉన్నాను . నా డ్రైవింగ్, అయర్న్ షాట్లు బాగున్నాయి. పట్టర్ను అదే గాడిలో ఉంచాలి.

ఆరంభం నిరాశపరిచినా తర్వాత మైదానంలో నేను నిలదొక్కుకుని బ్యాక్-నైన్లో పోరాడిన తీరుపై నాకు గర్వంగా ఉంది. తుది రౌండ్లో ఇలాంటి పరిస్థితులు నాకు గతంలో అనుభవమే, కాబట్టి నేను నా జోన్లో




ఉండి మంచి షాట్లు ఆడాలి, మిగిలినవి అవే సఫలమవుతాయి,' అని జోషీ వ్యాఖ్యానించారు.పార్-5గా ఉన్న ఏడో హోల్ను 477-యార్డుల పార్-4 గా మార్చడంతో కోర్సు పార్ 71కి తగ్గించబడింది.శాన్ డియాగో యూనివర్శిటీ గ్రాడ్యుయేట్ అయిన మజుందార్, తన విలక్షణమైన ఒంటి చేతి చిప్పింగ్ టెక్నిక్తో అందరినీ ఆకట్టుకున్నారు . ఒక దశలో ఆధిక్యానికి రెండు షాట్ల దూరంలో నిలిచి గట్టి పోటీ ఇచ్చేలా కనిపించినప్పటికీ, చివరి హోల్ వద్ద చేసిన ఒక చిన్న తప్పిదం కారణంగా ఆయన మళ్ళీ రెండో స్థానానికి పడిపోయారు.

ఆసియన్ టూర్లో రెండుసార్లు విజేత అయిన రషీద్, ఈగిల్, అయిదు బర్డీలు, మూడు బోగీలతో కూడిన 67 స్కోరుతో మెరుపు రౌండ్ ఆడి పోటీలోకి దూసుకొచ్చారు. కోల్కతాకు చెందిన విరాజ్ మదప్ప (69-71-71), ఆసియన్ టూర్లో అతి పిన్న వయసులో విజేతగా నిలిచిన ఆటగాడు,గ్రేటర్ నోయిడాకు చెందిన అర్జున్ శర్మ (71-70-70), డీపీ వరల్ పీజీటీఐ లో స్థిరంగా రాణిస్తున్న ఆటగాడు. వీళ్లిద్దరూ టూ-అండర్ 211 తో సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచారు.ప్రస్తుతం డీపీ వరల్ పీజీటీఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్లో 55వ స్థానంలో ఉన్న జోషి, ఇప్పుడు తన నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించి విజేతగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయన చివరిసారిగా ఆగస్టు 2022లో కోయంబత్తూరులో టైటిల్ గెలుచుకున్నారు. మూడు షాట్ల ఆధిక్యంతో తుది రౌండ్లోకి అడుగుపెట్టనున్న జోషీ, తన ఏడో వృత్తిపర టైటిల్ లక్ష్యంగా నిదానంగా ఆట కొనసాగిస్తున్నారు.

## ఇరాన్ విద్యార్థులకు రూ.1 లక్ష ఆర్థిక సాయమందించిన జిల్లా కలెక్టర్

- **సంజీవని నిధి, కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి చెరొక రూ.50 వేలు అందజేత**

**విశాఖపట్టణం, ఏప్రిల్ 09 :** యుద్ధ నేపథ్యంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులను వివరిస్తూ ఆర్థిక సాయం కోరిన ఇరాన్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా సంజీవని నిధి నుంచి రూ.50 వేలు విలువ గల చెక్కును, కనకమహాలక్ష్మి దేవస్థానం సమకూర్చిన రూ.50 వేలు నగదును కలెక్టర్ తన ఛాంబర్లో గురువారం సాయంత్రం వారికి అందించారు. ఏయూలో ఫార్మసీ కోర్సు చదువుతున్న జినాబ్, సోల్మాజ్ అనే విద్యార్థులు బుధవారం జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన క్రమంలో కలెక్టర్ ఈ చర్యలు తీసుకున్నారు.

# మలుం గుమ్మి జలపాతంలో విషాదం

- **ముగ్గురు విద్యార్థులు జల సమాధి**
- **ఘటనా స్థలంలో కొనసాగుతున్న పోలీస్, వైద్య శాఖల పంచనామా**

**అనంతగిరి, ఏప్రిల్ 9 మనంన్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని మలుం గుమ్మి జలపాతం వద్ద గురువారం మధ్యాహ్నం పెను విషాదం చోటుచేసుకుంది. సరదాగా గడుపుదామని వచ్చిన నలుగురు విద్యార్థినుల్లో ముగ్గురు నీటిలో మునిగి మృతి చెందగా, ఒకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.హుకుంపేట మండలం భూర్జ పంచాయతీ జంబువలస గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినులు ఈరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో మలుం గుమ్మి జలపాతాన్ని సందర్శించేందుకు వెళ్లారు. నీటిలోకి దిగిన సమయంలో లోతు తెలియకపోవడంతో నలుగురు ప్రమాదవశాత్తు మునిగిపోయారు.స్థానికులు వెంటనే స్పందించి ఒకరిని కాపాడగలిగినప్పటికీ,మిగిలిన ముగ్గురు అప్పటికే మృతి చెందారు.మృతులంతా ఎస్టీ కొండదొర కులానికి చెందిన వారు. పోలీస్ మరియు వైద్య శాఖల ఘటన జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీస్ మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం మృతదేహాలకు అధికారులు పంచనామా నిర్వహించి . అనంతగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం పార్థిక దేహాన్ని పోస్టుమార్థమ్ నిమిత్తం ఆసుపత్రికి తరలించారు వైద్య బృందం ఘటన స్థలాన్ని చేరుకొని వైద్యసహాయం అందించారు.సలేపు త్రిష (17), తండ్రి: కొండ. సలేపు రత్నకుమారి (16), తండ్రి: దేముడు. సలేపు పవిత్ర (16), తండ్రి: చందారు.



ఈ ప్రమాదం నుండి సలేపు అంజలి (18), తండ్రి: దేముడు, తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు.ఆమెను వెంటనే ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు యువతిలు మృతి చెందడంతో జంబువలస గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరించారు

## స్నేహితుని గదిలో మౌనికను హత్య చేసిన రవీంద్ర: నిర్ధారించిన పోలీసులు

**విశాఖపట్నం ఏప్రిల్ 9 మనం న్యూస్ :** విశాఖలో మౌనిక అనే యువతిని నేవీ ఉద్యోగి రవీంద్ర స్నేహితుని ఇంట్లో హత్య చేసినట్టు పోలీసులు నిర్ధారించారు. వాస్తవానికి హంతకుడు ఆమెను తన ఫ్లాట్లో హత్య చేసినట్టు ముందు చెప్పడం జరిగింది. అయితే నిందితుడిని తిరిగి పోలీస్ కస్టడీకి తీసుకుని విచారించిన దశలో స్నేహితుడు గదిలో ముందుగా తీసుకెళ్లి అక్కడ హతమార్చినట్టు శరీరాన్ని ఓ ట్రాలీ బ్యాగ్ లో కుక్కి తన ఫ్లాట్ లో నిందితుడు ముక్కలు చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడయింది ఈ మేరకు పోలీస్ కస్టడీ ముగియడంతో నిందితుడు రవీంద్రను తిరిగి జైలుకు తరలించారు

**పార్థసారథి సిఐ గాజువాక**

కాగా ఈ విషయంపై పోలీసులు చెప్తున్న అంశాలను ప్రజాసంఘాలు అనుమానిస్తున్నాయి ఒక భారీ శరీరాన్ని ఒక్క వ్యక్తి హత్య చేసి మరో ప్రాంతానికి తరలించి ముక్కలుగా చేసి కొద్ది సమయంలోనే కొంత భాగం దగ్ధం చేయడానికి ప్రయత్నించడం తదితర అంశాలు అనుమానం కలిగిస్తున్నాయని అంటున్నారు ఇందులో ఇతరుల సహకారం ఉన్నట్టు కూడా ప్రజాసంఘాలు భావిస్తున్నాయి.

## విశాఖపట్నం జిల్లా లోని పీఎం శ్రీ పాఠశాలలను సందర్శించిన రాఘవ్ లాంగర్

**విశాఖ, మనంన్యూస్ః** ఈరోజు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ రాఘవ్ లాంగర్, ఐఎఖి వారు విశాఖపట్నం జిల్లా లోని పీఎం శ్రీ పాఠశాలలు అయిన కేంద్రీయ విద్యాలయం శ్రీ విజయనగర్ మరియు జవహర్ నవోదయ విద్యాలయం కొమ్మాది పాఠశాలలను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, గౌరవనీయ కార్యదర్శి ప్రతి తరగతి గదిని, గ్రంథాలయాన్ని, ప్రయోగశాలలను పరిశీలించి, అక్కడి సౌకర్యాలను, అభ్యసనా వాతావరణాన్ని నిశితంగా సమీక్షించారు. ఆయన వివిధ తరగతుల విద్యార్థులతో ముచ్చటించి, వారి భాగస్వామ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, అభ్యసన ఫలితాలను అభినందించారు. పి.ఎం. శ్రీ కార్యక్రమం కింద అమలు చేస్తున్న విద్యా, సహ పాఠ్య కార్యకలాపాలు, ముఖ్యంగా వినూత్న బోధనా పద్ధతుల ఏకీకరణ, చక్కగా నిర్వహించబడుతున్న మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థుల భాగస్వామ్యం పట్ల డాక్టర్ రాఘవ్ లాంగర్ ఎంతగానో ముగ్ధులయ్యారు. ఈ



పర్యటనలో పాఠశాల విద్యాశాఖ జోన్-1 ఆర్.జె.డి శ్రీ బి. విజయభాస్కర్., విశాఖపట్నం డి.ఇ.ఓ శ్రీ.ఎన్.ప్రేమ కుమార్, సమగ్ర శిక్షా ఎ.పి.సి డా. జె.చంద్రశేఖర్, సీమాట్ లెక్చరర్ డా.ఎస్ ప్రసాదరావు మరియు ఇతర అధికారులు ఆయన వెంట ఉన్నారు. వీరు తనిఖీ అంతటా గౌరవనీయ కార్యదర్శిని అనుసరించి, పి.ఎం. శ్రీ కార్యక్రమాల అమలుకు సంబంధించి అవసరమైన సూచనలు అందించారు. ఈ పర్యటన విజయవంతంగా మరియు ప్రోత్సాహకరంగా సాగింది. గౌరవనీయ కార్యదర్శి గారు చేసిన పరిశీలనలు, పిఎం శ్రీ మార్గదర్శకాల అమలును మరింత బలోపేతం చేయడానికి బలమైన ప్రేరణగా నిలుస్తాయి అని తెలియచేశారు.

# పోషణ పక్వాడ ద్వారా పిల్లలకు ఆరోగ్యకర భవిష్యత్తు

### సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 09:** మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 23 వరకు నిర్వహించనున్న 8వ పోషణ పక్వాడ కార్యక్రమం పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులతో కలిసి గురువారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల మొదటి 6 సంవత్సరాల జీవన విధానంలో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా గర్భధారణ నుంచి 2 సంవత్సరాల వరకు ఉండే తొలి 1000 రోజులు శిశువుల శారీరక, మానసిక అభివృద్ధికి అత్యంత కీలకమని, ఈ దశలో సరైన పోషకాహారం, సంరక్షణ



అందించడం ద్వారా పిల్లల భవిష్యత్తును మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

కుటుంబాలు, సమాజంలో ఆరోగ్యకరమైన అలవాట్లపై అవగాహన పెంపు, చిన్నపిల్లల మెదడు అభివృద్ధికి అవసరమైన చర్యలపై దృష్టి సారించడం, అలాగే జన్ ఆందోళన్ రూపంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ఏడాది పురుషుల భాగస్వామ్యానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా తల్లిదండ్రులిద్దరూ కలిసి పిల్లల సంరక్షణలో భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. పోషణ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సుపోషిత జనని-స్వస్థ శిశు అనే అంశంపై తల్లి, శిశు పోషణపై అవగాహన కార్యక్రమాలు, తండ్రుల కోసం ప్రత్యేక వర్క్షాపులు, సూపర్ డాడ్ రెసిపీ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

## ఏయూలో టెక్నాలజీ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ప్రారంభం



**విశాఖపట్నం ఏప్రియల్ 9: మనం న్యూస్ః** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాన్క్లేవ్ గురువారం ఉదయం బీచ్రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐఐటి ఖర్గపూర్ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు పార్థ ప్రతిమ్ చక్రబర్తి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. ఈ దేశపు తదుపరి తరానికి నేటి విద్యార్థులే వారసులు అని అన్నారు. విశ్వవిద్యాలయం, రాష్ట్రం, ఈ దేశం మీకు కల్పిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి లోతైన జ్ఞాన వ్యవస్థల మీద ఆధారపడి ఉండాలన్నారు. శాస్త్ర సంబంధ జ్ఞానాన్ని పెంచుకోవడం, ఆలోచనలు సృజనాత్మకంగా ఉంచుకోవాలని, మీ ప్రయాణం వేగంగా ఉండాలన్నారు. ఆవిష్కరణలు ఎంటర్ప్రెన్యూర్షిప్కు ప్రాధాన్యత ఇస్తున్న ఈ తరుణంలో, దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మీ ఆవిష్కరణల సామర్థ్యం, నూతన ఆలోచనల చేయగల యువశక్తిపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అనధికార పార్కింగ్‌పై చర్యలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 09:-** నగరంలోని ద్వారకానగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో సిటీ సర్వీస్ (ఇఇ) బస్సులు అనధికారంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఈ మేరకు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్.సీహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక అమలు బృందాలను ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్. శ్రీనివాస్ యాదవ్, జి. సత్యనారాయణలను ఆ ప్రాంతంలో పర్యవేక్షణకు నియమించారు. ఈ బృందాలు కాంప్లెక్స్ పరిసరాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడంతో పాటు అనధికార పార్కింగ్ చేస్తున్న ఇఇ బస్సులపై కేసులు నమోదు చేస్తాయి. ట్రాఫిక్కు అడ్డంకులు కలిగించే వాహనాలను తొలగించి,



డ్రైవర్లు, ఆపరేటర్లలో కేటాయించిన పార్కింగ్ స్థలాలపై అవగాహన కల్పిస్తాయి. దీనిలో భాగంగా గురువారం సాయంత్రం పలు వాహనాలను తనిఖీ చేసి.. అనధికారిక పార్కింగ్ ప్రాంతాల నుంచి తరలించారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా డిటిసి ఆర్.సి.హెచ్. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.



## పోడూరులో పోషణ పక్వాడా కార్యక్రమం ప్రారంభం


**పోడూరు ఏప్రిల్ 9 మనం న్యూస్ :** సీడీపీఓ ఆదేశాల మేరకు పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఆరోగ్యాధికారి, సముదాయ ఆరోగ్య అధికారి, ప్రజారోగ్య నర్సు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, పర్యవేక్షకులు హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలు, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.

# ఎండోమెంట్ అధికారులు స్పందించాలి

**జగ్గంపేట ఏప్రిల్ 9 (మనం న్యూస్)ః** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం శ్రీ పానుగంటి లక్ష్మీ వెంకాయ్యమ్మా ధర్మ సత్రానికి సంబంధించిన భూమి సుమారు 150 ఎకరాలు జగ్గంపేట లో కలదు. ఈ భూమిలో అనేక అవకతవకులు జరుగుతున్న రెవెన్యూ అధికారులు- ఎండోమెంట్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆరోపిస్తూ గురువారం ఉదయం జగ్గంపేటలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింద. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఈ భూమిలో నిరుపేదలు సంవత్సరానికి 4000 చొప్పున శిస్తులు కడుతూ పంటను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, కానీ ఎండోమెంట్ అధికారుల రికార్డుల ప్రకారం 25 ఎకరాలకే పందిరి ఆనంద్ మరియు వారి వర్గీయులు పాటలు పాడి సిస్తులు కడుతున్నారని.



గత 15 సంవత్సరాల నుంచి 25 ఎకరాలకే శిస్తూ కడితే మిగిలి ఉన్న మొత్తం భూమికి ప్రజల దగ్గర శిస్తులు కట్టించుకుంటున్నారని, మరి ఆ సొమ్ము అంతా ఏమైపోతుందని కర్నాకుల ఆరోపించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.సతీష్, నాయకులు కే. రామలింగేశ్వరరావు, కొండేపూడి మంగయమ్మ, లక్ష్మి, రమణ పాల్గొన్నారు.



## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం చించినాడ, కాజ పడమర గ్రామాల్లో గురువారం ప్రభుత్వ రాజ్యముద్రలతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను టిడిపి నాయకులు ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చించినాడ సొసైటీ అధ్యక్షులు రుద్దరాజు సత్యనారాయణ రాజు, ఎలమంచిలి సొసైటీ అధ్యక్షులు బొప్పన హరి కిషోర్, సిరగాలపల్లి సొసైటీ అధ్యక్షులు చిలుకూరి బాలాజీ, ఎంపీపీ ధనలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు మామిడి శెట్టి పెద్దిరాజు, బోనం నాని, ఆరిమిల్లి రామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలపై రహదారుల ప్రగతిని పరిశీలన

- **విశాఖ ఎం పి శ్రీ భరత్ , వి ఎం ఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్,**

**విశాఖపట్నం ఏప్రిల్ 9 మనం న్యూస్:** భోగాపురం ఎయిర్ పోర్టు కు అనుసంధానించే ప్రధాన రహదారుల నిర్మాణ పనులను విశాఖ ఎం పి శ్రీ భరత్ , వి ఎన్ ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం ముందుగా అడవివరం కూడలి నుంచి జరుగుతున్న అభివృద్ధి పనుల ను పరిశీలించారు. రహదారి నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలించారు. అక్కడ నుంచి ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసి రాకపోకలకు అనువుగా ఉందా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ రహదారి నుంచి జాతీయ రహదారికి చేరుకునే మార్గాలను



పరిశీలించారు. అనంతరం వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు సూచనలతో భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు ప్రారంభించే నాటికి అనుసంధాన ప్రాధాన్యత రహదారులు నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ 7 ప్రధాన రహదారులను జూన్ మొదటి వారం నాటికి పూర్తి చేస్తామని, తిమ్మాపురం మారికవలస రహదారి ఇప్పటికే పూర్తి చేయటం జరిగిందన్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వాహక ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు రవిశంకర్, విశ్వనాథ్, రెడ్డి గుత్తేదారు పాల్గొన్నారు.

# ఎబియన్ రాధాక్రిష్ణ మహిళకు క్షమాపణ చెప్పాలి

- **పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ వంగా గీతా విశ్వనాధ్**

**పిఠాపురం మనం న్యూస్ :** పిఠాపురం పట్టణంలో వంగా గీతా విశ్వనాధ్ పిఠాపురం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ౖఖి జగన్ మోహన్ రెడ్డి , మరియు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకొని అసూయతో, ద్వేషంతో, జగన్ వెంటే జనం ఉన్నారనీ క్రోధంతో అఖా ఆంధ్రజ్యోతి టెలివిజన్ ఛానల్లో 04/04/2026 న ప్రచారమైన వీకెండ్ కామెంట్ బై ఆర్.కె కార్యక్రమంలో అత్యంత అవమానకర, అసత్య, దూషణాత్మకంగా చేసిన వ్యాఖ్యలకు సంభందించిన వీడియోలు యూట్యూబ్ ఫేసుబుక్ వంటి సామజిక మాధ్యమాలలో చూడడం ద్వారా మాకు తెలిసింది. ఈ కార్యక్రమం రూపొందించిన అఖా ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ మరియు సంబంధిత యాంకర్, దానికి అనుమతి ఇచ్చిన ఎడిటర్, మేనేజ్మెంట్ అందరిపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ



జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి సరఫరా పథకాన్ని వర్చువల్ విధానంలో
# ప్రారంభించిన డిప్యూటీ సి ఎం , ఇంచార్జి మంత్రి



**రాజోలు ఏప్రిల్ 9: మనం న్యూస్:** రాజోలు నియోజకవర్గం లోని సఖి నేటిపల్లి మండలంలో జల జీవన్ మిషన్ కింద రూ.17 కోట్ల 33 లక్షల 88 వేలతో అంతర్వేది నందు నిర్మించి న సురక్షిత త్రాగు నీటి సరఫరా పథకాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి కె అచ్చెన్న నాయుడు అమరావతి నుండి వర్చువల్ విధానంలో గురు వారం ప్రారంభించారు. అదేవిధంగా మల్కిపురం మండలంలో గుడిమెళ్లంక రూ.5 కోట్ల ఓఎన్జీస్ నిధులతో సురక్షిత త్రాగు నీటి ప్రాజెక్ట్ వద్ద ర్యాపిడ్ శాండ్ఫిల్టర్ నిర్మాణానికి వర్చువల్ విధానంలో శంకు స్థాపన (భూమిపూజ) చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ అంతర్వేది, గొంది, పల్లి పాలెం అంతర్వేదికర నాలుగు గ్రామా లకు సురక్షిత త్రాగునీటి సరఫరా జరుగు తుందన్నారు. ఈ నాలుగు గ్రామాల పరిధిలో 13 ఆవాసాలలో 4,522 గృహాల వారికి త్రాగునీరు సమృద్ధిగా సరఫరా అవు తుందన్నారు ఈ స్కీం కింద తొలి దశలో అంత ర్వేది, పల్లిపాలెం లకు సురక్షిత త్రాగునీటి సరఫరా జరుగు తుందని రెండవ దశలో అంతర్వేదికర, గొంది గ్రామాలకు మరో మూడు మాసాలలో నిర్మాణ పను లు పూర్తి కాబ డతాయని తదుపరి ఆయా గ్రామాల కు సురక్షిత త్రాగు నీరు సరఫరా అవుతుంద న్నారు. ఈ రెండు దశలు పూర్తయిన పిదప ప్రస్తుతం అరకొరగా ఉన్న త్రాగినీటి సరఫరా వ్యవస్థ మెరుగు పడి మొత్తం 67 గ్రామాలకు సమృద్ధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. గుడిమెళ్లంక కమ్యూనిటీ ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్ క్రింద త్రాగునీటి సరఫరా పనులు పూర్తయితే సుమారు 30 గ్రామాలకు చెందిన 97 ఆవాసాలలోని 1,27,000 గృహాలకు ఇంటింటి కుళా యి కనెక్షన్ సమృద్ధిగా త్రాగునీరు అందుతుందన్నారు.స్థానిక శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నియోజ కవర్గంలో త్రాగునీటి వసతులు మెరుగుపడుతున్నా యన్నారు గత దశాబ్ద కాలంగా నియోజ కవర్గంలో త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని ఎప్పుడైతే డ్రైనేజీ వ్యవస్థ చెడి పోయిందో సుమారు 60 గ్రామాలకు త్రాగు నీటి ఎద్దడి సమస్యలు ఉత్ప న్నమయ్యాయన్నారు. అలాంటి సమయంలో సుమారు 20 తీర ప్రాంత గ్రామాలు మరింత త్రాగు నీటి ఎద్దడిని ఎదుర్కొన్నాయన్నారు గొంది గ్రామంలో గోతులు తీసుకుని కింది భాగంలో ఉన్న కుళాయి నీటిని వడకట్టి వినియోగించుకునే వారన్నారు ఈ సమస్యను పరిష్కరిం చడంలో జల జీవన్ మిషన్ కీలక భూమిక పోషి స్తుందన్నారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచ డంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి గ్రామీణ ఇంటికి ట్యాప్ కనెక్షన్ ద్వారా సురక్షితమైన మరియు సరిపడ తాగు నీటిని అందించడం కొరకు ఉద్దేశింపబడిందన్నారు. ప్రతి వ్యక్తికి రోజుకు కనీసం 55 లీటర్ల నాణ్య మైన నీటిని అందించడం ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. తాగునీటీ సరఫరాలో ఇబ్బందులు పరిష్కరించడమే ఈ స్కీం ప్రధాన సామాజిక లక్ష్యమన్నారు. స్థానిక నాయకు రాలు గొల్లపల్లి అమూల్య ప్రసంగిస్తూ స్థానిక శాసన సభ్యులు దేవ వరప్రసాద్ అపర భగీరధు నీవలే నియోజకవర్గంలో త్రాగు, సాగు నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, డివిజనల్ ఇంజనీర్లు మారుతీ రావు, బిజెపి నాయకులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు కూటమి నాయుకులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై
## చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి



**ప్రత్తిపాడు,ఏప్రిల్ 09(మనం న్యూస్ ):** వైసిపి నాయకుల భార్యల పట్ల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ సభ్య సమాజం తలదించుకునే తరహాలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గిరి బాబు అన్నారు.వైసిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో వైసిపి పార్టీ శ్రేణులతో కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ గిరిబాబు మాట్లాడుతూ మీడియా వ్యవస్థలో ఉన్నతంగా వ్యవహరించవలసిన వ్యక్తులు దిగజారుడు మాటలు మాట్లాడటం సరికాదన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబంధించిన మహిళలపై ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు.రాధాకృష్ణ తన చానల్లో ప్రసారం చేసిన వీకెండ్ కామెంట్ బై ఆర్కే దురుద్దేస పూర్వక వ్యాఖ్యలు పై ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు,మండల కన్వీనర్ రామిశెట్టి నాని జడ్పిటిసి బెహర రాజేశ్వరి దొరబాబు, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం,వైస్ ఎంపీపీ బంకు శ్రీను,అడ్వకేట్ లక్ష్మీప్రసన్న,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, అడపా సోమేశ్, సకురు గుర్రాజు, నరాల శ్రీను, గొల్లపల్లి సురేష్, మిరియాల పద్మావతి, గొంతిరెడ్డి సతీష్, బులిపే దేవి, పేయ్యాల రాజా, పిల్లా కొండలరావు, దాడిశెట్టి చక్రధర్,పినిశెట్టి ప్రకాష్,సేరు కృష్ణ, కట్టమూరి కొండబాబు,మేడిబోయిన చంద్రశేఖర్,జువ్వల సుజాత బాబులు,వమ్మి రమణ,రత్నం కోటి తదితరులు పాల్గొన్నారు.


## జనరిక్ మెడికల్ షాప్
## ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ముమ్మిడివరం,ఏప్రిల్ 9,మనం న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని తాళ్లరేవులో గురువారం జనరిక్ మెడికల్ షాప్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు( బుచ్చిబాబు).ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ వ్యాపార సంస్థలు అందు బాటులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జనరిక్ మెడికల్ షాపును నిర్వహించనున్న అద్దేపల్లి సతీష్ దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తాళ్ళరేవు మండల శాఖ అధ్యక్షులు దూళిపూడి వెంకటరమణ (బాబి), శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు,అధికార ప్రతినిధి వాడ్రేవు వీరబాబు,మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఎం సత్తిబాబు,అద్దేపల్లి లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అన్నవరం దేవస్థానం పాలకవర్గంలో సూర్య భాస్కరం

- సిరిపురంలో ఘన సత్కారం



**ఏలేశ్వరం,ఏప్రిల్, 9:-(మనం న్యూస్ ):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ధనేకుల వీరభద్రం సతీమణి శ్రీమతి సూర్య భాస్కరం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు ఈ నియామకాన్ని గర్వకారణంగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ బీసీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ సూర్య భాస్కరంని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం (ఫ్లవర్ బొకే) అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నియామకం గ్రామానికి మంచి గుర్తింపు తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కింగ్సాల వీరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ధనేకుల అదృష్టదీపుడు, చిలకమర్తి ఆదినారాయణ, ధనేకుల కృష్ణ, అత్తి పెదకాపు, అత్తి భద్రరావు, పంచాయతీ సిబ్బంది సాగి సూరిబాబు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య భాస్కరంకి శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా ఈ నియామకం సిరిపురం గ్రామానికి గర్వకారణంగా నిలిచిందని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతూ, భవిష్యత్తులో సూర్య భాస్కరం దేవస్థానం అభివృద్ధితో పాటు భక్తులకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్



**ముమ్మిడివరం, ఏప్రిల్ 9, మనం న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు మండలం గాడిమొగ గ్రామంలోని శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో గాడిమొగ గ్రామ పెద్ద చెక్కా ఆదినారాయణ,లక్ష్మీ దంపతులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ



**ఏలేశ్వరం, ఏప్రిల్, 8,(మనం న్యూస్ ):** ఏలేశ్వరంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు భోజనాలను వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు,ఆస్పత్రి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ టిడిపి యువనాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణ స్వామి లు హాజరై భోజనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు ప్రతినెల తొమ్మిదో తారీఖున గర్భిణీ స్త్రీలకు దాతల సహకారంతో భోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ముమ్మిడిశెట్టి మణికంఠ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సాయంతో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ రమేష్,కూటమి శ్రేణులు బుగతా శ్రీను, సామంతులు గోపి, ఎండగుండి నాగబాబు,అనంతారపు రాజు, గొల్లపూడి త్రిమూర్తులు,స్కూల్ చైర్మన్ శ్రీను, శంకర్, చలంచర్ల నాగేశ్వరరావు,వాగు బద్రిష్, ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి,ప్రమీల,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో
## మెరుగైనపారిశుద్ధ్యం పనులు



**ఏప్రిల్.9 గొల్లప్రోలు మనం న్యూస్.** గొల్లప్రోలు పట్టణ పరిధి మెయిన్ రోడ్లు ప్రధాన డ్రైనేజీలు చెత్తాచెదారం మట్టితో కూడుకుపోయిన డ్రైనేజీలు గడచిన కొంతకాలం నుండి దుర్వాసన దుర్గంధం వెదజల్లుతున్న నేపథ్యంలో మనం తెలుగు జాతీయ దినపత్రిక పత్రిక కథనంతో స్పందించిన గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ జి. శ్రీనివాస్ పై అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి గొల్లప్రో లు మున్సిపాలిటీ ప్రధాన డ్రైనేజీల్లో పూడిక తీత లు పనులను వేగవంతం చేస్తూ మెరుగైనపారిశుద్ధ్యంపనులతో పాటు అశుభ్రత ప్రాంతాలలో దోమల నివారణ చర్యలను చేపట్టి బీసింగు క్లోరిన్ వెదజల్లుతూ వీధులు రోడ్లు డ్రైన్లు శుభ్రతకార్యక్రమాన్ని కమిషన ర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పారిశు ధ్యంపనులపై. గొల్లప్రోలు ప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు.



## తిరుమాని కుటుంబానికి
## తోట పరామర్శ

**భీమవరం, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** భీమవరం మండలం నాగిడిపాలెం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు తిరుమాని లక్ష్మీనారాయణ తల్లి సావిత్రమ్మ (60) ఇటీవల స్వర్గస్తులైనారు. భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, తెదేపా రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి గురువారం తిరుమణి లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగిడి సామేరు, మోకా గోపాలకృష్ణ, నాగిడి నారాయణస్వామి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లేగ దూడల ప్రదర్శన పాల్గొన్న ఎంపీపీ



**ఏలేశ్వరం, ఏప్రిల్, 9:-(మనం న్యూస్ ):** ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగాణభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా కృత్రిమ గర్భధారణ ద్వారా 1 సం లోపు పుట్టిన 40 పెయ్య దూడల ప్రదర్శన చేపట్టారు. ఈ 40 లేగ దూడలకు ఏలిక పాముల నివారణకు మందును అందించారు.ఈ కార్యక్రమములో పశు గణాభివృద్ధి డిప్యూటీ డైరెక్టర్ కాంతారావు, ఎంపీటీసీ బొడ్డు సూరిబాబు కర్రి సుబ్బారావు, అవసరాల సూర్యప్రకాశరావు, కర్రి సూర్యప్రకాశరావు, సొసైటీ డైరెక్టర్ వేమగిరి సత్యానందం, బర్ల అర్జునుడు,ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ చిక్కం బాల చంద్ర యోగీశ్వర్, పశువైద్య శస్త్రచికిత్స సహాయకులు , డాక్టర్ ఈ సతీష్ కుమార్, సాయి కృష్ణ, టి వి కళ్యాణి, సిబ్బంది వంశీ, హుస్సేన్, చంద్రరావు, రాజు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ లాంఛనంగా ప్రారంభించిన సిడిపిఓ



**ఏలేశ్వరం, ఏప్రిల్, 9:-(మనం న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమమును సిడిపిఓ పద్మావతి యర్రవరం సెక్టార్ సెంటర్ 5 లో లాంచనంగా ప్రారంభించారు. ఈ నెల 9 నుండి 23 తేదీ వరకూ ఐసిడిఎస్ ప్రత్తిపాడు ప్రాజెక్ట్ పరిధిలో సాక్షా అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ బాలింతలు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లులకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మంచి పోషకాలు అందించాలని దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి చక్రవేణి, టీచర్ ఎస్ ఎల్ వి నాగమణి, పలువురు గర్భిణీలు బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## ఆర్కే సోలార్ సిస్టమ్స్ వ్యాపారాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ముమ్మిడివరం, ఏప్రిల్ 9, మనం న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ముమ్మిడివరంలో గురువారం ఆర్కే సోలార్ సిస్టమ్స్ వారి నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు. ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ నూతన సాంకేతిక విజ్ఞానానికి అనుగుణంగా, ప్రజల అవసరాల మేరకు నూతన వ్యాపారాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకానంద, సీనియర్ నాయకులు తాడి నరసింహారావు,సాగిరాజు సూరిబాబు రాజు మరియు రాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సెంట్రల్ డెల్టాకు 'అమరజీవి జలధార' వరం

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం, ఏప్రిల్ 09: (మనం ప్రతినిధి):** ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే 'అమరజీవి జలధార' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం వసంతవాడలో ఏర్పాటు కానున్న మెగా వాటర్ ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రూ.850 కోట్ల వ్యయంతో సెంట్రల్ డెల్టాలో సుమారు 7 లక్షల మందికి తాగునీరు అందించే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అమరజీవి జలధారలో భాగంగా నాలుగు నియోజకవర్గాలు, 11 మండలాలకు తాగునీరు అందించేందుకు అవసరమైన హెడ్వర్క్స్ నిర్మాణం కోసం వసంతవాడలో 10 ఎకరాల స్థలాన్ని రైతుల నుంచి సేకరించి, ప్రాజెక్టు పనులను ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా స్థలం అందించిన రైతులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నామినేషన్ల కార్యక్రమానికి
## హాజరైన కొవ్వలి



**నరసాపురం, ఏప్రిల్ 9 (మనం న్యూస్):** స్థానిక వై.ఎన్ కళాశాల పాలకవర్గానికి జరగనున్న ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల కార్యక్రమం గురువారం ప్రారంభమయ్యింది. కళాశాలలో జరిగిన ఈ నామినేషన్ల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.ఎన్ కళాశాల పాలకవర్గంలోని వివిధ పదవులకు పోటీ చేస్తు న్న అభ్యర్థులు కొవ్వలి రామ్మోహన్ నాయుడు మద్దతును కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ రాధాకృష్ణపై ఫిర్యాదు



**కొత్తపేట, ఏప్రిల్ 09: (మనం ప్రతినిధి):** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఏబీఎన్ రాధాకృష్ణ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపేటలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కొత్తపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ మహిళలను అవమానించే విధంగా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజానికి హానికరమని, ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాధ్యతారహితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, రాధాకృష్ణ తన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్‌ను కలిసి అత్తులూరి, బండారు



జగ్గంపేట ఏప్రిల్ 9(మనం న్యూస్): కాకినాడ జిల్లా :జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ బండారు రాజా మరియు అత్తులూరి సాయిబాబు గురువారం ఉదయం తాడేపల్లి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో పార్టీకి మరింత బలంగా పని చేస్తామని నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిలబడతామని తెలిపారు.

# ఓడలరేవు తీర రక్షణకు తోటల పెంపకం

**ఓఎన్జీసీతో కలెక్టర్ కార్యాచరణ**



అమలాపురం ఏప్రియల్ 9 మనం న్యూస్: అల్లవరం మండలం ఓడలరేవు తీరప్రాంతం భౌగోళికంగా అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. తీర ప్రాంతంలో సముద్రపు కోతను అరికట్టేందుకు గ్రోయిన్స్ నిర్మాణం, తోటల పెంపకం కోసం ఓఎన్జీసీ సహకారంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గురువారం ఓఎన్జీసీ, అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి భూసేకరణ, ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు, భూ పరిహారం చెల్లింపులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓడలరేవు సముద్ర తీరాన్ని రక్షించే కవచంగా తోటల పెంపకాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. ఈ తీర ప్రాంతంలో సుమారు 10.5 ఎకరాల భూమి సేకరించగా, దీనికి ప్రత్యామ్నాయంగా ఓఎన్జీసీ సంస్థ అందుబాటులో ఉన్న ఇతర భూమిని కొనుగోలు చేసి అప్పగించాల్సిందిగా సూచించారు. ఓడలరేవు తీరానికి అనువైన సర్వే తోటలు, మడ అడవులు పెంపకం అవసరమని తెలిపారు. మడ అడవులను కాలువలు లేదా బ్యాక్వాటర్స్ ప్రాంతాల్లో నాటితే భూమి కోతను నివారించవచ్చని పేర్కొన్నారు.

అటవీ శాఖ, సామాజిక అటవీ విభాగం తీరప్రాంతంలో మొక్కల పెంపకానికి ఉచితంగా నాట్లను అందించడంతో పాటు సాంకేతిక సలహాలు ఇవ్వాలని సూచించారు. ఉప్పాడ వంటి ప్రాంతాల్లో సముద్రం చొచ్చుకురావడంతో ఇప్పటికే విస్తారమైన భూమి కోల్పోయిన నేపథ్యంలో, ఓడలరేవులో తోటల పెంపకం పర్యావరణ పరిరక్షణకే కాకుండా గ్రామ రక్షణకు కూడా అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ఎన్.వి. ప్రసాదరావు, ఓఎన్జీసీ ప్రతినిధులు, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు



కిర్లంపూడి ఏప్రిల్ 09:( మనం న్యూస్ ): పిల్లల్లో మొబైల్, టీవీ వంటి స్క్రీన్ వినియోగాన్ని తగ్గించడం ఈ ఏడాది పోషణ్ పక్వాడ పక్షోత్సవాల ప్రధాన లక్ష్యమని సిడిపిఓ ఎం. పూర్ణిమ తెలిపారు. గురువారం స్థానిక పీహెచ్సీలో గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తల్లి, శిశు పోషణ, చిన్నారుల మేధా అభివృద్ధి, స్క్రీన్ టైమ్ తగ్గింపు, ప్రాసెస్డ్ ఫుడ్ నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# దిగజారుడు రాజకీయం అంటే చంద్రబాబు



- **దిగజారుడు జర్నలిజం అంటే ఎబిఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ**

నందిగామ, ఎప్రిల్ 09, (మనం న్యూస్) : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భార్యలపై మహిళలపై ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన జుగుప్సాకరమైన వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు. జర్నలిజం పేరుతో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు క్షమార్హం కానివి.. ఆ దిగజారుడు వ్యాఖ్యలను యావత్ సమాజం ఖండిస్తుంది : మాజీ ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి అంటేనే సమర్ధవంతమైన నాయకత్వం కాబట్టే నాయకులు, కార్యకర్తలు కూడా ఆయన బాటలోనే నడుస్తారు. గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధితో సమర్ధవంతంగా అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపగలిగారు కాబట్టే గొప్ప ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు.

# నిన్న భౌతిక దాడులు... నేడు పోలీస్ ఫిర్యాదులు

- **వైసీపీ 'ద్వంద్వ నీతి'కి ఇది పరాకాష్ట.**

నందిగామ ఏప్రిల్ 09,(మనం న్యూస్) : నిన్న ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి కార్యాలయాలపై భౌతిక దాడులకు దిగి చట్టాన్ని ధిక్కరించిన వైసీపీ నేతలు, నేడు ఏమీ తెలియనట్లు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కి ఫిర్యాదుల డ్రామా ఆడటం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఈరోజు మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు డ్రామాను ,అనుచిత వ్యాఖ్యలను నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజధానిపై జగన్ రెడ్డి పదేపదే మాట మారుస్తూ చేస్తున్న 'మావిగాన్' వంటి హాస్యాస్పద నాటకాలను ఎండగట్టడం మీడియాగా ఏబీఎన్ బాధ్యత. ఈ రాజకీయ విమర్శకు సమాధానం చెప్పలేక, దానిని



'మహిళల అవమానం'గా వక్రీకరించి అల్లర్లు సృష్టించడం - ప్రజల దృష్టిని మళ్లించే నీచమైన తంత్రం. రాజకీయాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక, మహిళా సెంటిమెంట్ను అడ్డం పెట్టుకోవడం మీ దిగజారుడు తనానికి నిదర్శనం. మొండితోక జగన్మోహన్ రావు ఈ వితండవాదం ఎవరి కోసం పోలీస్ స్టేషన్ వద్ద మీరు మాట్లాడిన మాటలు మీ అజ్ఞానానికి, అసహనానికి నిదర్శనం.

# దార్శనికుడు డాక్టర్ అంబేద్కర్

అమలాపురం ఏప్రియల్ 9 మనం న్యూస్ : ఆధునిక భారతదేశ రూపకర్త నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని డాక్టర్ అంబేద్కర్ ఒక వర్గానికి మాత్రమే నాయకుడు కాదని అంబేద్కర్ అందరివాడు అని ఆయన ఆలోచన విధానం నేడు దేశాన్ని నడిపిస్తుందని బాబాసాహెబ్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని డాక్టర్ అంబేద్కర్ మనవడు (నాలుగవ తరం ) యశ్వంతరావు అంబేద్కర్ పిలుపునిచ్చారు గురువారంఅమలాపురం రూరల్ ఏ వేమవరప్పాడు లో డాక్టర్ అంబేద్కర్ శిలా విగ్రహావిష్కరణ మరియు నూట ముప్పై ఐదవ



జయంతి మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యశ్వంతరావు అంబేద్కర్ నూతనంగా నిర్మించిన సింహాసనం మీద కూర్చున్న డాక్టర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు

# నసీమ తిరుమలలో రూ.2.70 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

ఆత్రేయపురం, ఏప్రిల్ 9: (మనం ప్రతినిధి) కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం పరిసరాల్లో భక్తుల సౌకర్యాల మెరుగుదలకు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. గురువారం వాడపల్లి గ్రామంలో జరిగిన పలు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జల జీవన్ మిషన్ పథకం కింద రూ.94.50 లక్షల వ్యయంతో 200 కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (వాటర్ ట్యాంక్)కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ ట్యాంక్ నిర్మాణంతో గ్రామస్తులతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్యలు తగ్గనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంఖవరం పంచాయతీలో మర్రిచెట్టు ఊడల్లా కూరుకు పోయిన అవినీతి

శంఖవరం, 9 ఏప్రిల్ మనం ప్రతినిధి: శంఖవరం గ్రామ పంచాయతీలో అవినీతి మర్రిచెట్టు ఊడల్లా కూరుకు పోయిందని సామాజిక కార్యకర్త, ఆర్టిఐ ప్రచార కార్యకర్త మేకల కృష్ణ, మాజీ సర్పంచ్ పగడాల మోహన సన్యాసిరావు (బాబ్జి) ఆరోపించారు. మండల కేంద్రం శంఖవరంలో మేకల కృష్ణ గృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణ, బాబ్జి మాట్లాడుతూ, శంఖవరం గ్రామపంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 18 లక్షల రూపాయల వరకు రావడం జరిగింది. మార్కెట్లో



నూతనంగా నిర్మించిన దుకాణాల కాంట్రాక్టర్ కు ఈ నిధుల నుండి సుమారు 16 లక్షలు చెల్లించారు. దీనితో పాటుగా ఎటువంటి బిల్లులు లేకుండా 1 లక్ష 92 వేల 971 రూపాయలను అదనంగా విత్ డ్రా చేశారు. ఈ నిధుల చెల్లింపుల లోనూ అవకతవకలు జరిగినట్లుగా భావించి, గ్రామానికి చెందిన రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు) సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగారు. దీనితో అప్రమత్తమైన పంచాయతీ అధికారులు అదనంగా విత్ డ్రా చేసిన సొమ్మును మరల కొద్ది రోజుల్లోనే తిరిగి పంచాయతీ ఖాతాకు జమ చేశారని ఆరోపించారు.ఈ సమావేశంలో బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు), రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు), గవరసాని దొంగబాబు, రామిశెట్టి రాజబాబు, కుర్రే చంటిబాబు, ఆకుల చిట్టిబాబు, రామిశెట్టి చిన్న దివాణం, రౌతు వెంకటేష్ పాల్గొన్నారు.

# అల్లవరం డిప్యూటి ఎంపీడీఓయు. నాగేంద్రకి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి..



అల్లవరం ఏప్రిల్ 9 మనం న్యూస్ ప్రతినిధి: అల్లవరం డిప్యూటీ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన యు. నాగేంద్ర కు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి లభించింది,2024 అక్టోబర్ లో కె. గంగవరం మండలం నుంచి బదిలీ పై అల్లవరం వచ్చిన ఆయన సుమారు సంవత్సన్నర పాటు డిప్యూటీ ఎంపీడీఓ గా సేవలు అందించారు, మరియు ఇదే జిల్లాలో స్వామిత్వ (గ్రామ కంఠం భూముల సర్వేకి) జిల్లా స్థాయి నోడల్ అధికారిగా పనిచేసారు, గతం లో పూర్తి అదనపు బాధ్యతలతో ఏజెన్సీ రంపచోడవరం డివిజన్ డివిజనల్ పంచాయతీ అధికారిగా మరియు వై. రామవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేశారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందిన నాగేంద్రను మండల పరిషత్ సిబ్బంధి మరియు పంచాయతీ కార్యదర్శులు మరియు, సిబ్బంధి, సచివాలయం సిబ్బంధి గణంగా సన్మానించారు.

# జనగణనపై మొదటి బ్యాచ్ శిక్షణ ప్రారంభం

కాత్రేనికోన ఏప్రియల్ 9 మనం ప్రతినిధి : భారతదేశ జనగణనకు సంబంధించి సమాచార సేకరణ ఎన్యూమరేటర్ లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం మండల పరిషత్ సమావేశపుహాలు నందు తాసిల్దార్ రవి కిరణ్, ఎంపీడీఓ బి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రవి కిరణ్ మాట్లాడుతూ మండలంలో మొత్తం జనాభా లెక్కల సేకరణ కు 123 మంది ఎన్యూమరేటర్ లు, 20 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని మూడు బ్యాచ్ లు గా వీరికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి బ్యాచ్ శిక్షణాకాలం మూడు రోజులు ఉంటుందని శిక్షణా కాలంలో మాస్టర్ ట్రైనీలు ఇచ్చే పూర్తి సమాచారాన్ని తెలుసుకొని ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలన్నారు. మొదటి దశలో కేవలం హెచ్ ఎల్ ఓ యాప్ ద్వారా ఇండ్ల గణన చేయడం



జరుగుతుందని, మే 1 నుండి మే 31వరకూ క్షేత్రస్థాయిలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో 34 ప్రశ్నలు ఉంటాయని పూర్తిగా డిజిటల్ విధానంలోనే ఉంటుందని తెలియజేశారు. ఎంపీడీవో రాజేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ఇబ్బందులు లేకుండా సమాచారం సేకరించాలన్నారు. మాస్టర్ ట్రై నీలు ఏవిఆర్ వర్మ, కే బాలాజీ ఉదయం నుండి సాయంత్రం వరకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లు శంకర్ నారాయణ, రాజు, ఏ ఓ సంఘమిత్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై చట్టబద్ధ చర్యలు

శంఖవరం/ ప్రత్తిపాడు ఏప్రిల్ 09 మనం ప్రతినిధి: సభ్య సమాజం తలదించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి నాయకుల భార్యల పట్ల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి అధినేత వేమూరి రాధాకృష్ణ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం తగదని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల భార్యలపై ఏబీఎన్ రాధాకృష్ణ తన ఛానెల్లో తొలి పలుకు కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. సమాజం పట్ల బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి నిర్వహణలో నైతిక విలువలు, నియమాలను పాటిస్తున్న వారు ఎవరూ ఈ తరహా వ్యాఖ్యలు చేయలేదని ముద్రగడ గిరిబాబు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు జడ్పిటిసి సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరి,రాష్ట్ర పార్టీ వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేష్, వైస్ ఎంపీపీ బంకు శ్రీను, తుని





నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి జమీలు,ప్రత్తిపాడు నియోజకవర్గ యూత్ విభాగ అధ్యక్షులు సకురు గుర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించాలి



శంఖవరం ఏప్రిల్ 09 మనం ప్రతినిధి: గర్భిణీలు తల్లీ, పిల్లల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ప్రాముఖ్యమని శంఖవరం, రౌతులపూడి మండలాల సిడిపీఓ. పర్వత వెంకటలక్ష్మి పేర్కొన్నారు. తల్లీ, పిల్లల ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తోడు ఆయా తల్లీ, పిల్లల కుటుంబా సభ్యులు కూడా సంపూర్ణ సహకారాన్ని, మద్దతును అందించాలని వెంకటలక్ష్మి పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం శంఖవరం, పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతీ నెలా 9 న నిర్వహించే ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో గర్భిణీ స్త్రీలకు వెద్య పరీక్షల సందర్భంగా గురువారం నుంచి ఏప్రిల్ 23 వరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ - అంగన్వాడీ పథకంలో 8 వ తడవ పోషణ్ పక్వాడ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఐసిడిఎస్ సెక్టార్ కార్యనిర్వహణ అధికారిణి బి.వెంకట రజని, ఏఎన్ఎంలు, హెచ్వీలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో మెరుగైనపారిశుధ్యంపనులు



గొల్లప్రోలు ఏప్రిల్ 9(మనం న్యూస్): గొల్లప్రోలు పట్టణ పరిధి మెయిన్ రోడ్లు ప్రధాన డ్రైనేజీలు చెత్తాచెదారం మట్టితో కూడుకుపోయిన డ్రైనేజీలు గడచిన కొంతకాలంనుండిదుర్వాసనదుర్గంధ ము వెదజల్లుతున్న నేపథ్యంలో మనం తెలుగు జాతీయ దినపత్రిక పత్రిక కథనంతో స్పందించిన గొల్లప్రోలు.నగర పంచాయతీ కమిషనర్ జి శ్రీనివాస్ పై అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి గొల్లప్రో లు మున్సిపాలిటీ ప్రధాన డ్రైనేజీల్లో పూడిక తీత లు పనులను వేగవంతం చేస్తూ మెరుగైనపారిశుద్ధ్యం పనులతో పాటు అశుభ్రత ప్రాంతాలలో దోమల నివారణ చర్యలను చేపట్టి బీసింగు క్లోరిన్ వెదజల్లుతూ వీధులు రోడ్లు డ్రైన్లు శుభ్రతకార్యక్రమాన్ని కమిషన ర్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పారిశు ద్ధ్యంపనులపై. గొల్లప్రోలుప్రజలుహర్షం వ్యక్తం చేస్తున్నారు..

# దైవం మానవ రూపంలో... అతిథిదేవో భవ!



- **జంపనిలో అన్నసంతర్పణ – ఆతా నిజాం బాబా సందేశం**

జంపని, వేమూరు, ఏప్రిల్ 9 (మనం న్యూస్): మానవాళి మనుగడకు మహాత్ములు చూపిన సేవా మార్గం, షరతులులేని ప్రేమ తత్వమే ముఖ్యమని జంపని ఆతా నిజాం బాబా బోధించారు. జంపనిలో అఅఅఖిఖీఅ దర్బార్ షరీఫ్ అతా నిజాం బాబా ఆధ్వర్యంలో గురువారం రాత్రి 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దివ్య ఆశీస్సులతో జంపని ఆతా నిజాం బాబా తన ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. షరతులు లేని ప్రేమ, కుల మతాలకు అతీతంగా మనవ సేవ, అన్నదానం అనే సూఫీ సూత్రాలను ప్రజల్లో విస్తరించడమే లంగర్ షరీఫ్ ముఖ్య ఉద్దేశమని ఆతా నిజాం బాబా చెప్పారు. ఈ సందర్భంగా సూఫీ సంతుల బోధనలను ఆయన ప్రస్తావించారు. ఖాజా మోయినుద్దీన్ చిస్తీ బోధనల ప్రకారం ఇతరులకు అన్నం పెట్టేవాడే ఉత్తమ మనిషి అని, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం గొప్ప దానం అని సయ్యద్ బాబా తాజుద్దీన్ చెప్పారని వివరించారు. ఆహారం పంచితే ఆశీర్వాదం పెరుగుతుంది అని తమ గురుదేవులు సూఫీ మహ్మద్ అతావుల్లా షా తాజ్ ఖాదరీ బాబా తమకు బోధించారని, ఆ మార్గంలోనే తాము అన్నదానం నిర్వహిస్తున్నామని జంపని ఆతా నిజాం బాబా తెలిపారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో పేదలు, భక్తులకు ఆతా నిజాం బాబా భక్తి శ్రద్ధలతో స్వయంగా భోజనం వడ్డించగా, ఆయన కుమారులు అతా మహ్మద్ అలీ, షేక్ అతా మహ్మద్ మొయినుద్దీన్, అతా మహ్మద్ అతావుల్లా షా ఖాదరీ సేవాభావంతో వలంటీర్లుగా సేవలు అందించారు.

# శాంతి భద్రతలతో అంబేద్కర్ జయంతి నిర్వహించాలి

- **ర్యాలీలు, సభలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి**
- **టౌన్ సీఐ శేఖర్ బాబు**

రావులపాలెం, ఏప్రిల్ 9: (మనం ప్రతినిధి) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను శాంతి భద్రతల నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని రావులపాలెం టౌన్ సీఐ శేఖర్ బాబు సూచించారు. ఈ నెల 14వ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా, అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులతో రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. రావులపాలెంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో తహసీల్దార్ బి. ముక్తేశ్వరావు



అధ్యక్షతన మండల పరిధిలోని గ్రామాల అంబేద్కర్ జయంతి కమిటీ సభ్యులతో ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి, దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు గౌరవప్రదంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించాలి అని అన్నారు.

# ముమ్మరంగా డ్రగ్స్ పై దండయాత్ర 2.0

నందిగామ, ఏప్రిల్ 09,(మనం న్యూస్): ముమ్మరంగా దండయాత్ర 2.0 చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామ శివారు ప్రాంతాల్లో డ్రగ్స్ను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు కార్యాచరణను మరింత వేగవంతం చేశారు. తొలి విడతలో భాగంగా 'డ్రగ్స్ పై దండయాత్ర' పేరుతో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాలలు, యువతకు డ్రగ్స్ అనర్థాలపై కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇప్పుడు రెండో దశ క్రింద యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టారు. విజయవాడ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాలనుసారం ఈ నెల 6వ తేదీన ప్రతిష్టాత్మక 'డ్రగ్స్‌పై దండయాత్ర 2.0'





కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగర వ్యాప్తంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు తీసుకున్నారని అనుమానం వస్తే చాలు, వారిని పక్కకు పిలిచి అక్కడికక్కడే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

- **మంత్రి నిమ్మల**

పాలకొల్లు, ఏప్రిల్ 9,మనం ప్రతినిధి : కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతజీ ప్రమాణాలు పాటించడంతోపాటు జాప్యం తగదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన గురువారం పాలకొల్లులో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా అబ్దుల్ కలాం పార్కు వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , 27 వార్డు క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, ప్రభుత్వాసుపత్రి సుందరీ కరణ, ఎన్టీఆర్ కళాక్షేత్రం పనులను పరిశీలించారు. ఆయా పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలను ఆరా తీశారు. వారం



వారం పనుల్లో పురోగతి కనిపించాలని ఆ దిశగా అధికారులంతా దృష్టి పెట్టాలని మంత్రి తెలిపారు. ఆయా పనుల వద్ద పలు సూచనలు చేశారు.ఆయనతో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారధి, పబ్లిక్ హెల్త్ డీఈ విజయ్,నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పొట్నూరి శ్రీనివాసరావు, బత్తుల మేరీ నిర్మల కుమారి, బిర్దుకోట శేఖర్, వట్టం గణేష్, మల్లంపల్లి పకీర్ బాబు, బేరం శ్రీరామచంద్రమూర్తి, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ సంచలనం

ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి సంచలనం సృష్టించాడు. చైనా అగ్రశ్రేణి ఆటగాడు, ప్రపంచ ఏడో ర్యాంకర్ లిన్ షై ఫెంగ్ కు షాకిచ్చి ప్రిక్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టాడు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ఆయుష్ 21-13, 21-16తో లిన్ పై విజయం సాధించాడు. 51 నిమిషాల పాటు సాగిన పోరులో ఆయుష్ అద్భుతమైన ఆటతో ప్రత్యర్థిని చిత్తుచేశాడు. మరో మ్యాచ్ లో హెచ్.ఎస్.ప్రణయ్ 24-22, 21-12తో నుయెన్ డాంగ్ (వియత్నాం)పై గెలిచి ప్రిక్వార్టర్స్ చేరుకున్నాడు. స్టార్ ఆటగాడు లక్ష్యసేన్ కు చుక్కెదురైంది. లక్ష్యసేన్ 12-21, 19-21తో లీ చుక్ యూ (హాంకాంగ్) చేతిలో, కిదాంబి శ్రీకాంత్ 21-18, 9-21, 11-21తో లో కీన్ యూ (సింగపూర్) చేతిలో పరాజయం చవిచూశారు. మహిళల సింగిల్స్ లో అగ్రశ్రేణి షట్లర్ పి.వి.సింధు ప్రిక్వార్టర్స్ లో అడుగుపెట్టింది. తొలి రౌండ్లో సింధు 15-21, 21-11, 21-19తో వాంగ్ లింగ్ చింగ్ (మలేసియా)పై గెలుపొందింది. మాళవిక బాన్సోద్ 10-21, 19-21తో బుసానన్ (థాయ్ లాండ్) చేతిలో, తన్వీశర్మ 19-21, 14-21తో లెత్షానా (మలేసియా) చేతిలో ఓడారు.





# వైభవ్ చూపిన బాటలో: యశస్వి జైస్వాల్

ముంబయి ఇండియన్స్ తో మంగళవారం నాటి మ్యాచ్ లో దిగ్గజ ఫాస్ట్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రాను వైభవ్ సూర్యవంశీ ధాటిగా ఎదుర్కోవడం తమ జట్టులోని మిగతా బ్యాటర్లకూ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ చెప్పాడు. మ్యాచ్ లో బుమ్రా వేసిన తొలి బంతినే వైభవ్ సిక్సర్ గా మలిచాడు. అదే ఓవర్లో ఇంకో సిక్సర్ కూడా బాదాడు. మహా మహా బ్యాటర్లను కూడా ఇబ్బంది పెట్టే పేసర్ ను 15 ఏళ్ల కుర్రాడు ఇలా ఎదుర్కోవడం సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో యశస్వి మాట్లాడుతూ.. ''బుమ్రా తొలి బంతికే వైభవ్ సిక్సర్ బాదాడు. ఇలాగే నీవైన షాట్లు ఆడుతూ ఉండు అని అతడికి చెప్పాను. బుమ్రా దిగ్గజ బౌలర్లలో ఒకడు. అలాంటి బౌలర్ బంతులను వైభవ్ ఎలా ఎదుర్కోవడం గొప్పగా అనిపించింది. మనం కూడా బౌలర్లపై ఎదురుదాడి చేయొచ్చు అనే విశ్వాసాన్ని మిగతా బ్యాటర్లకు అతను ఇచ్చాడు. నా మీద కూడా అతను ఒత్తిడిని తొలగించాడు. మా భాగస్వామ్యాన్ని ఎంతో ఆస్వాదించాను'' అని చెప్పాడు. ఈ మ్యాచ్ లో యశస్వి 32 బంతుల్లోనే 77 పరుగులతో అజేయంగా నిలవగా.. వైభవ్ 14 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. వర్షం వల్ల 11 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్ లో రాయల్స్ 3 వికెట్లకు 150 పరుగులు చేయగా.. ముంబయి 123/9కు పరిమితమైంది.

# ఫైనల్లో సురేఖ బృందం

ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్ 1 మహిళల కాంపౌండ్ విభాగంలో జ్యోతి సురేఖ, ప్రగతి, మధురలతో కూడిన భారత జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో ఈ త్రయం 233-230తో తుర్కియే జట్టుపై విజయం సాధించింది. అంతకుముందు క్వార్టర్స్ లో భారత జట్టు 235-234తో డెన్మార్క్ బృందాన్ని



ఓడించింది. వ్యక్తిగత విభాగంలో జ్యోతి సురేఖ రెండో రౌండ్లో ప్రవేశించింది. తొలి రౌండ్లో ఆమెకు బై లభించింది. ప్రగతి, మధుర కూడా తొలి రౌండ్ దాటారు. ప్రగతికి బై లభించగా.. మధుర 143-141తో గ్రేస్ ఛాపెల్ (బ్రిటన్)పై నెగ్గింది. మరో తొలి రౌండ్లో అదితి 146-138తో సోఫియా రియాజ్ (ఎల్ సాల్వెడార్)ను ఓడించింది.

# బౌలింగ్ చేయడమే నా పని: షమి



గాయం నుంచి కోలుకున్న తర్వాత దేశవాళీ క్రికెట్లో అద్భుత ప్రదర్శనతో సత్తాచాటుతున్నా.. భారత జట్టులో చోటు దక్కకపోవడంపై సీనియర్ పేసర్ మహ్మద్ షమి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''నేను శ్రామికుడిని. బంతిని విసరడమే నా పని. జీవితంలో ఎత్తుపల్లాలు.. గాయాలు సహజం. కానీ మైదానంలో కష్టపడటం ఎప్పుడూ మరిచిపోవద్దు. ఈ రోజుల్లో చాలామంది సామాజిక మాధ్యమాల వెనుక పరుగెత్తుతున్నారు. నేను రైతు కుటుంబంలో పుట్టా. నా మూలాల్ని మరిచిపోలేదు. ఒక ఆటగాడిగా ఇప్పటికీ ఆకలి ఉంది. అత్యున్నత స్థాయిలో ఆడాలంటే అది తప్పనిసరి. దేశవాళీ క్రికెట్ కు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తా. నాలో సత్తా ఉన్నంత కాలం బెంగాల్ తరఫున ఆడుతూనే ఉంటా'' అని షమి వివరించాడు.

## సింథటిక్ షటిల్స్‌కు బీడబ్ల్యూఎఫ్ పచ్చజెండా

ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) కీలక మార్పునకు శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణతో పాటు బ్యాడ్మింటన్ లో సుస్థిరత లక్ష్యంగా సహజసిద్ధమైన పక్షి ఈకల షటిల్స్ కు బదులుగా కృత్రిమ (సింథటిక్) కాక్ లను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తొలుత చిన్న స్థాయి (గ్రేడ్-3) టోర్నీలు, జూనియర్ అంతర్జాతీయ పోటీలలో వీటిని పరీక్షించనుంది. గాలిలో ఈ షటిల్స్ ప్రయాణించే తీరు, వేగం, నాణ్యత, క్రీడాకారుల నియంత్రణ వంటి అంశాలు ప్రస్తుత అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో ఈ పరీక్షల్లో నిశితంగా పరిశీలించనుంది. క్రీడాకారుల నుంచి వచ్చే అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్తులో ప్రధాన టోర్నీలలో సింథటిక్ షటిల్స్ వాడకంపై తుది నిర్ణయం తీసుకోనుంది. గత ఏడాది బాతు మాంసానికి డిమాండ్ తగ్గడంతో షటిల్ కాక్స్ తయారీకి అవసరమైన ముడి పదార్థాల (ఈకల) కొరత ఏర్పడింది. దీంతో షటిల్స్ ధర రెట్టింపయింది. సాధారణంగా తక్కువ ధర షటిల్స్ తయారీకి బాతు ఈకలు.. ప్రధాన టోర్నీల కోసం గట్టిగా ఉండి, ఎక్కువ మన్నికనిచ్చే హంస ఈకలను వినియోగిస్తారు. చైనాలోని పరిశ్రమలు.. మాంసం వినియోగం తర్వాత మిగిలిన ఈకలను సేకరించి షటిల్స్ ను తయారు చేస్తాయి. అయితే కేవలం ఈకల కోసమే పక్షులను పెంచడం ఆర్థికంగా అనుకూలం కాని నేపథ్యంలో ప్రత్యామ్నాయాల అన్వేషణ అనివార్యమైంది.



# భారత లెజెండరీ క్రికెటర్ కన్నుమూత

భారత క్రికెట్ లో విషాదం చోటు చేసుకుంది. టీమిండియా అత్యంత వృద్ధ టెస్ట్ క్రికెటర్, చెన్నై క్రికెట్ దిగ్గజం దొరైస్వామి గోపీనాథ్ (96) మరణించారు. చెన్నైలోని తన నివాసంలో వృద్ధాప్య సమస్యలతో ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు. 1952లో ఇంగ్లండ్ పై భారత్ సాధించిన తొలి టెస్ట్ విజయంలో గోపీనాథ్ కీలక పాత్ర పోషించారు. భారత్ ఇన్నింగ్స్ ఎనిమిది పరుగుల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించింది. ఆ చారిత్రత్మ మ్యాచ్ లో గోపీనాథ్ 35 పరుగులు చేశారు. తొలి టెస్టు విజయం సాధించిన భారత జట్టులో ఇప్పటివరకు జీవించి ఉన్న ఏకైక క్రికెటర్ గోపీనాథ్ కావడం విశేషం. ఇప్పుడు ఆయన



మరణంతో భారత క్రికెట్ లో ఒక శకం ముగిసింది. 1951లో ఇంగ్లండ్ పై అంతర్జాతీయ అరంగేట్రం చేసిన గోపీనాథ్ తన కెరీర్ లో భారత్ తరపున 8 టెస్టులు ఆడారు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో మద్రాస్ తరపున ఆడన 83 మ్యాచ్ లు ఆడారు. గోపీనాథ్ తన అరంగేట్ర మ్యాచ్ లోనే మెరుపుగలు మెరిపించాడు. తన అరంగేట్ర టెస్టులో 8వ స్థానంలో బ్యాటింగ్ కు వచ్చి మొదటి ఇన్నింగ్స్ లో 50 (నాటౌట్), రెండో ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మొత్తంగా ఆయన 8 మ్యాచ్ లలో 242 పరుగులు చేశారు. ఆయన మృతి పట్ల పలువురు క్రికెటర్లు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151, And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.